

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

మంగళవారం 8 జులై 2025

పేజీలు 11




విద్యార్థుల ప్రాణాలకు

# రక్షణేది?

- నిర్మాణం జరుగుతున్న భవనంలోనే పాఠశాల నిర్వహణ
- దుమ్ము ధూళితో అనారోగ్యం పాలవుతున్న విద్యార్థులు
- విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ప్రైవేటు పాఠశాలలు
- అనుమతులు లేని నిర్మాణాలు
- పట్టించుకొని అధికారులు

**కుప్పం,మేజర్ న్యూస్:**
కుప్పం మున్సిపాలిటీ పరిధిలో కొన్ని పాఠశాలలు నిర్మాణ దశలో ఉన్న భవనాల్లో తరగతులను నిర్వహిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిర్మాణ సమయంలో వెలువడే దుమ్ము దూళ ఇతరాత్ర విద్యార్థుల ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపుతుంది. దీంతో విద్యార్థులు శ్వాసకోస, చర్మ వ్యాధులు లాంటి రోగాల బారిన పడుతున్నారు. కనీస అనుమతులు లేక నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి, విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ పలు పాఠశాలలు విమర్శల పాలవుతున్నాయి.

**నిర్మాణాలు చేపడుతున్న భవనంలో తరగతులు**

కుప్పం పట్టణ పరిధిలో సుమారు 35 ప్రైవేటు పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఇందులో వేలాదిగా విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతమైన కుప్పంలోని పేదజనం తమ పిల్లలను

మిగతా 2లో..

తాళాలతో దర్శనమిస్తున్న గృహ నిర్మాణ శాఖ కార్యాలయం 2లో..






## పీజీఆర్ఎస్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:**
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను క్షుణంగా పరిశీలించి వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ యస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను కలెక్టర్ సుమిత్ కుమార్, స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వారితోపాటు జిల్లా జాయింటు కలెక్టరు జి విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పడాల్తో పాటు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో డి ఆర్ ఓ మోహన్ కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ అనుపమ, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా

2లో



## వికటించిన నకిలీ ఆర్ఎంపీ డాక్టర్ వైద్యం

5లో

- మాటలు రాక మూగబోయిన గొంతు
- బాధితులపై దురుసుగా ప్రవర్తించిన వైద్యుడు
- తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు










# పీజీఆర్ఎస్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పిజిఆర్ యస్ లో వచ్చిన సమస్యల అర్జీలను పెండింగు లేకుండా వేగంగా పరిష్కారం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రతి అర్జీని పరిశీలించి ఎండార్స్మెంట్లను ఇవ్వాలని, సంబంధిత ఆర్డీవోలు వారి పరిధిలోని మండలాలలో పర్యటించి ఎండార్స్మెంట్లను పరిశీలించాలని ఆదేశించారు.రీ ఓపెన్ కి అవకాశం లేకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చేయాలన్నారు.ఆయా కార్యాలయాలకు పిజిఆర్ యస్ కింద అర్జీలు సమర్పించేందుకు వచ్చే ప్రజలను ఆప్యాయతతో పలకరించి సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీలను స్వీకరించాలని అన్నారు. ప్రతి వారం నిర్వహించే సోమవారం పీజేఆర్ ఎస్ కార్యక్రమం నందు జిల్లాలోని హెచ్వోడీలందరూ ఉదయం 9.30 గంటలకు రావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబంంచిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాళాలతో దర్శనమిస్తున్న గృహ నిర్మాణ శాఖ కార్యాలయం



**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో సోమవారం ఉదయం 10:30 గంటలు అవుతున్న తాళాలతో దర్శనమిస్తుంది. ప్రతి సోమవారం కార్యాలయంలో ఉదయం 10 గంటలకు రావలసిన అధికారులు 10:30 అవుతున్న కార్యాలయం తాళాలతో దర్శనమిస్తుంది. లబ్ధిదారులు చాలామంది కార్యాలయం కొచ్చి తాళాలతో దర్శనం ఇవ్వడంతో వెనుతిరిగి వెళ్లిపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలన్నారు. మండలంలో చాలామంది అధికారులు 11గంటలకు అవుతున్న ఎవరు అధికారులు కార్యాలయానికి హాజరు కావడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో విధంగా విధులు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రతి సోమవారం నిర్వహించి గ్రీవెన్స్ డే కి అధికారులు తప్పక హాజరు కావాలని జిల్లా స్థాయి అధికారులు చెబుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ విధంగా పునరావతం కాకుండా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# విద్యార్థుల ప్రాణాలకు రక్షణ ఏది..?

మొదటి పేజీ తరువాయి

ఇంగ్లీష్ చదువులు చదివించి ఉన్నత స్థాయికి తేవాలని ఆశయంతో ఆస్తులు అమ్ముకొని, అప్పులు చేసి పదుల లెక్కన వడ్డీకి తెచ్చి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించారు. కానీ కుప్పం పట్టణంలో కొన్ని పాఠశాలలో నిర్మాణంలో ఉన్న భవనాల్లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏకబికిన నిర్మాణాలు ఓ పక్క సాగుతున్నాయి. మరోవైపు భవనము లోపల పాఠశాల తరగతులు నిర్వహిస్తున్నారు. నిర్మాణ సమయంలో సిమెంటు, మట్టి వెలువడి, దుమ్ము ధూళి పాఠశాలలోని విద్యార్థులను కమ్మేస్తుంది. దీంతో ఉదయం పూట పువ్వులా వచ్చే విద్యార్థులు పాఠశాల ముగిసిన తర్వాత వాడిన పువ్వుల దుమ్ము..దులితో వెనుతిరిగి వెళుతున్నారు. దుమ్ము దులి వల్ల విద్యార్థుల శ్వాసకోశ, చర్మ రోగాల బారిన పడుతున్నారు.

**విద్యాహక్కు చట్టానికి తూట్లు:** ప్రైవేట్ పాఠశాలలకు అనుమతి కావాలంటే విద్యార్థులకు పక్కా భవన సముదాయం, క్రీడా ప్రాంగణం, ఫిట్నెస్ ఉన్న బస్సులు, ఫైర్ సేఫ్టీ అను మతి పొంది ఉండాలి. కానీ నిబంధనలు, ప్రమాణాలకు విరుద్ధంగా అధికారులు అమ్యామ్యాలకు అలవాటు పడి ప్రైవేట్ పాఠశాలు, వాహనాలకు అనుమతులు ఇస్తున్నారని బాహాటంగానే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇదే అదనుగా యాజమాన్యాలు పాఠశాల భవన నిర్మాణం నుంచి మొదలుకొని ఫీజుల వసూళ్ల వరకు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థులకు ఉచితంగా బోధన అందించాలి. కానీ అలాంటివి కుప్పం నియోజకవర్గంలో చాలా వరకు అమలు కావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. నూతన పాఠశాలలు మాత్రం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

**పట్టించుకొని అధికారులు:** కుప్పం మున్సిపాలిటీలో నిర్మాణాలలో ఉన్న భవనాల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రాణాలతో పాఠశాల యాజమాన్యం ఆడుకుంటున్న అధికారులు పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పంలోనే ఇలాంటి పరిస్థితి ఉన్న అధికారులు మిన్నకుండిపోతున్నారు. చాలా పాఠశాలల్లో సరిపడ గదులు లేకపోవడం, ఇరుకు గదులు ఉండడం, నిర్మాణ భవనాలులో తరగతులు నిర్వహించడం, పాఠశాలలకు మైదానాలు లేకపోవడం విద్యా అర్హత లేని ఉపాధ్యాయులు వంటి సమస్యలు ప్రైవేటు పాఠశాలల్లో రాజ్యమేలుతున్న అధికారులు పట్టించుకోకపోవడాన్నీ కుప్పం జనం ప్రశ్నిస్తున్నారు. కడ ప్రత్యేక అధికారి అయిన పాఠశాలలో తనిఖీ చేసి నిబంధనలు ప్రకారం నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.



# విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### అంబేద్కర్ గురుకుల పాఠశాలలో లీగల్ అవగాహన కార్యక్రమం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని నాయుడుపేటలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో, పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో లీగల్ రైట్స్ అసోసియేషన్ ద్వారా న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతికి చెందిన న్యాయ విద్యార్థులు కోటపురి కార్తిక్, కలపాటి మహర్షి పి., చైతన్య సూర్యనారాయణ మరియు వారి బృందం పాల్గొని పౌరుల హక్కులు, న్యాయ వ్యవస్థ ప్రాధాన్యతపై శిక్షణ ఇచ్చారు. చట్టంపై ప్రాథమిక అవగాహన కల్పించి, విద్యార్థుల్లో న్యాయపట్ల చైతన్యం పెంపొందించేలా విద్యార్థులకు అవగాహన కల్పించారు.న్యాయవాదులు మాట్లాడుతూ విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని చట్ట పరిధిలో ఎలా న్యాయం పొందాలి, న్యాయ సహాయం ఎప్పుడు అవసరమవుతుంది వంటి అంశాలపై విలువైన సూచనలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట బఅసోసియేషన్ అధ్యక్షులు చెంచు కృష్ణయ్య , సీనియర్ న్యాయవాదులు సోమశేఖర్ , పార్థసారధి, దాసరి నిరంజన్ , తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటనపై ఎస్పీ మణికంత చందోలు ప్రెస్ మీట్




**చిత్తూరు(జూలై 07),(అర్బన్):** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలంలోని మామిడి యార్డ్ నందు మామిడి రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ నెల 9వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ పర్యటనకు షరతులతో కూడిన అనుమతి ఇవ్వబడిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భముగా ఎస్పీ మాట్లాడుతూ...రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి పర్యటన సందర్భముగా ముందస్తు చర్యలలో బాగంగా మామిడి యార్డ్, హెలిప్యాడ్ ప్రాంతం, రూట్ మ్యాప్ వంటి అంశాలను ఇప్పటికే పరిశీలించాము. లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండడానికి మరియు ఇతర జిల్లాలలో జరిగిన కొన్ని సంఘటనల దృష్ట్యా హెలిప్యాడ్ వద్ద 30 మంది నేతలను అనుమతిస్తామని మరియు మామిడి యార్డ్ నందు 500 మంది రైతులకు అనుమతి ఇస్తున్నాము.పర్యటన ముగిసే వరకు ఎలాంటి రోడ్ షోలు లేదా బహిరంగ సభలకు అనుమతి లేదు.మామిడి యార్డ్ పక్కన స్కూల్స్ మరియు పెట్రోల్ బంకులు ఉన్నందున శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ఉండడానికి 500 మందికి అనుమతి.హెలిప్యాడ్ చుట్టూ డబుల్ లేయర్ బారికేడ్ లు ఏర్పాటు చేసుకోవాలి మరియు పర్యటన సమమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండడానికి సి.సి. కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేయడం జరిగింది.ఎటువంటి ప్రజా సమీకరణలు జరగకూడదు మరియు కూడలీల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలి.ఇంతకుముందు సత్యసాయి జిల్లా, ప్రకాశం జిల్లా, పల్నాడు ప్రాంతాల్లో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా బంగారుపాళ్యంలో కూడా ఆంక్షలు విధించబడ్డాయి.ఎవరైనా ఈ షరతులను ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, ప్రజలకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించినా, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.



# తాని సుధాకర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**చిల్లకూరు, మేజర్ న్యూస్** మండల పరిధిలోని లింగవరం గ్రామంలో స్వర్గస్తులైన తాని సుధాకర్ కుటుంబానికి శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆర్థిక సాయం చేశారు. సోమవారం ఎంఎల్ఏ అందించిన 10,000/- రూపాయల ఆర్థిక సహాయంను లింగవరం గ్రామ నాయకులు తాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమతం బుజిగేంద్ర, తాని వెంకట కిష్టయ్య, దార వెంకటేశ్వర్లు, నెల్లూపూడి రాంమోహన్, తిరుమూరు శ్రీనయ్య, తాని నిఖిల్, తాని శివ, వాదనలా శ్రీధర్, తిరుమూరు సీతారామయ్య, దార శ్రీను మరియు గ్రామస్థులు పాల్గున్నారు.

# ఆసుపత్రిలో రికార్డులు తనిఖీ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మండలం కోలమాసన పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ ను సబ్ యూనిట్ అధికారి జయశంకర్ తనిఖీ చేయడం జరిగినది. ఇందులో భాగంగా రికార్డులను తనిఖీ చేసి ల్యాబ్ టెక్నీషియన్ కు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది. యాక్టివ్ సర్వలెన్స్ నందు తీసిన రక్తపూతలను అదే రోజు ల్యాబ్ కు పంపించాలని అదే రోజు పరీక్ష చేసి రిజల్ట్ ను కన్సల్డు ఏ.ఎన్.ఎం కి తెలియపరచాలని అందులో మలేరియా,పాజిటివ్ వచ్చిన మెడికల్ ఆఫీసర్ కు తెలియపరిచి వారి ద్వారా సభ్ యూనిట్ అధికారికి తెలుపాలని ఎం1 రిజిస్టర్ ఎం 3 అన్ని రికార్డులను సక్రమంగా మైంటైన్ చేయాలని ల్యాబ్ టెక్నీషియన్ కు ఆదేశించడం జరిగిందన్నారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనుని సంప్రదించి పలమనేరు మండలం రూరల్ లో జ్వరం కేసులో గురించి తెలుసుకోవడం జరిగినది. డాక్టర్ సీజనల్గా వచ్చే మామూలు జలుబు దగ్గు మొదలగు వ్యాధులకు తప్పక వేడి నీటిని తాగాలని ప్రతి వారము శుక్రవారం డ్రైడేగా పాటించాలని ఇంటి పరిసరాల శుభ్రత గురించి ఆశ కార్యకర్తలకు ఏ.ఎన్.ఎంలకు తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూహి, ల్యాబ్ టెక్నీషియన్ విజయలక్ష్మి, సూపర్వైజర్ రాణి,ఏఎన్ఎం అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో వసంతోత్సవం

**కార్వేటినగరం(మేజర్ న్యూస్):** కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాలు సోమవారం ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పుష్కరి నుండి తీర్థం తీసుకుని వచ్చి అభిషేక నిర్వహించారు. రాహుకాలం పూజలు కుంకుమార్చనలునిర్వహించారు. ఆలయము చుట్టూ గ్రామం పూర్తిగా విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారిని పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, ఉభయదారులుగా దేవస్థానం మరియు హేమాద్రి నాయుడు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పాలిచెర్లవారి పాళెం ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం నిర్వహించారు. సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులుగా గత ఎనిమిదేళ్ళ కాలంలో చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ప్రధానోపాధ్యాయిని అనసూయ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల చూపిన అంకిత భావం గొప్పదన్నారు. ఉపాధ్యాయులు వైచంద్ర, వివిధ కుమార్, పి.మంజుశ్రీ, ఆదిలక్ష్మి, సురేంద్రలను ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మాధవయ్య, శ్రీనివాసులు, ప్రజేంద్ర, సుగుణ, లీల, కామేశ్వరి, మధుసూధన్ రావు, విద్యుల్లత, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు మండలం నెల్లటూరు గోగినేనిపురం ఎపి ఎస్సిసిఎల్ జిల్లా స్టోర్స్ హమాలీల సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఆవిష్కరించారు. సోమవారం ఉదయం నిర్వహించిన ఆందోళన అనంతరం సి.ఐ.టి.యు గూడూరు పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య మాట్లాడుతూ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి మరణ శాసనం కాకూడదని, ధ్వంసం అవుతున్న కార్మిక హక్కుల సాధనకై జరుగుతున్న జూలై 9 సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీల సంఘం అధ్యక్షులు చెముడు బోయిన రాగయ్య, నాయకులు వై.రమేష్, డి.మస్తాన్,ఎన్.జనార్ధన్, ఇ.కిష్టయ్య, వి.రాఘవరావు, ఇ.రవీంద్ర, యస్.గోవర్ధన్, వాకా సుబ్బయ్య, పి. శ్రీనివాసులు, కె.మురళి పాల్గొన్నారు.



## పామాయిల్ సాగుపై రైతులు మొగ్గు చూపాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రతి రైతు పామాయిల్ పంట సాగు వైపు మొగ్గు చూపాలని 3 ఎఫ్ ఆయిల్ ఫామ్ కంపెనీ ఉమ్మడి చిత్తూరు జిల్లా జోనల్ మేనేజర్ వెంకట మురళి అన్నారు. సోమవారం మండలంలోని రావిళ్ల వారి పల్లిలో చిట్టిబాబు సాగుచేస్తున్న పామాయిల్ తోటను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని తెలిపారు. అనంతరం పలువురు రైతులకు పామాయిల్ పంట సాగుకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం క్లస్టర్ అధికారులు రెడ్డప్పనాయుడు, దేవరాజులునాయుడు, రైతులు పాల్గొన్నారు.



## శ్రీరామను సందర్శించిన ఈఎన్‌హెచ్ ప్రతినిధులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలను హైదరాబాద్‌కు చెందిన ఈఎన్‌హెచ్ ఎంఎన్‌సి కంపెనీ ప్రతినిధులు రామసుబ్రమణ్య, ప్రేమలత సోమవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో తమ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగాలు పెద్ద సంఖ్యలో కల్పిస్తున్నామన్నారు. కళాశాలలో నాణ్యమైన విద్యతో పాటు మౌళిక సదుపాయాలు ఉన్నత స్థాయిలో ఉన్నాయని కొనియాడారు. కళాశాల డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి ప్రతినిధులను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, డైరెక్టర్ మన్నెం రామసుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ జయచంద్ర, ప్లేస్మెంట్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



## జిల్లాలో వందశాతం హాజరు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో 2025-26 విద్యా సంవత్సరంలో మొట్టమొదటిసారిగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు వందశాతం నమోదుకావడం గర్వకారణమని జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎం కుమార్ పేర్కొన్నారు. ఆయన తన కార్యాలయంలో ఇతర అధికారులతో కలిసి వందశాతం హాజరు పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యారంగ అభివృద్ధిలో ఇదో కీలక మైలురాయిగా నిలిచిందన్నారు. ఈ అపూర్వ విజయం సాధించడానికి ప్రేరణగా నిలిచిన కమిషనర్ విజయ రామరాజు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ శామ్యూల్ మార్గనిర్దేశంతోనే ఈ విజయం సాధ్యమైందన్నారు. విద్యాసంవత్సరం పూర్తిగా వందశాతం హాజరు కొనసాగాలని సూచించారు. సహకరించిన ఉప విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు, అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.గౌరీ శంకర్ రావు, ఫేషియల్ అటెండెన్స్ నోడల్ ఆఫీసర్ జి సురేష్ ను ఆయన అభినందనలు తెలియజేశారు.



# బల్లవోలు డ్రైన్ పూడికి తీత పనులకు నిధులు: ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** పూడికతో నిండిన బల్లవోలు డ్రైన్ రైతులను ముంచుతుండడంతో ఆందోళన చెందుతున్న రైతులకు ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ఆపన్న హస్తం అందించారు. రైతులు తమ సమస్యను ఎంఎల్ఏకి విన్నవించింది తడువు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించారు. సోమవారం ఉదయం గుత్తేదారు బల్లవోలు డ్రైన్ పూడికి తీత పనులకు తెలుగుదేశం నాయకులు, రైతుల సమక్షంలో పనులకు శ్రీకారం చుట్టారు. బల్లవోలు డ్రైనేజీ పూడిక తీయడం వలన వేపాలెం, కర్లపూడి, బల్లవోలు, చింతవరం, రామారెడ్డి పాలెం, పొన్నవోలు, పల్లమాల. నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామాలకు సంబంధించిన వరి పొలాలలో వర్షానికి కురిసిన నీరు అంతా కూడా ఈ డ్రైనేజీ కాలువ ద్వారా ప్రవహించి సముద్రంలో కలుస్తుంది. దీని వలన రైతులు తమ పొలాలలో వరి నాట్లు సకలానికి వేసుకునే అవకాశం కలుగుతుంది. నీటి ఎద్దడి రాకుండా నాణ్యమైన పంట దిగుబడులు సాధించేందుకు బల్లవోలు డ్రైనేజ్ ఎంతగానో ఉపయోగపడుతుంది. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఈ డ్రైనేజీ పథకానికి శ్రీకారం చుట్టగా నేడు తెలుగేశం ప్రభుత్వ పాలనలోనే మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం రైతుల పట్ల తెలుగుదేశం పాలకులకు ఉన్న చిత్త శుద్ధి తెలుస్తోంది. కాంగ్రెస్ నుంచి వైసిపి వరకు ఈ డ్రైనేజి పథకాన్ని నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రైతులు సకాలంలో పంటలు వేసుకోలేని పరిస్థితి నెలకొనేదని తెలుగుదేశం నాయకుడు బల్లవోలు ఉప సర్పంచ్ వినయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. దీనికితోడు ప్రతి ఏడాది వర్షాల సమయంలో పొలాలు ముంపుకు గురి కావడం వరద నీరు త్వరగా వెళ్లక తీవ్ర ఇబ్బందులు పడే వారమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి, బల్లవోలు సాగునీటి సంఘం అధ్యక్షుడు చాకలిలక్ష్మీనరసింహం, చిల్లకూరు మండలం మాజీ తెలుగుమహిళా అధ్యక్షురాలు చెరుకూరు పద్మజ, ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్ పాల్గొన్నారు. బల్లవోలు గ్రామం యొక్క డ్రైనేజీ పూడికి తీత పనులు మంజూరు చేయించిన ఎంఎల్ఏ పాశిం సునీల్‌కుమార్‌కి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కి, తెలుగుదేశం నాయకులు తానంకి నానాజీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేల్లపాలెం సర్పంచ్ రావుల వెంకటేశ్వర్లు, రామారెడ్డి పాలెం టిడిపి నాయకులు మునిశేఖర్ గౌడ్, టిడిపి నాయకుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, చింతవరం టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## మండలంలో సుపరిపాలనకు తొలి అడుగు

**ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్**

**గూడూరు, మేజర్‌న్యూస్:** పేదల ప్రజల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే పింఛన్ మూడు వేల నుంచి 4 వేలకు పెంచారని, గ్యాస్ సిలెండర్ల పథకం. తల్లిదీవెన, పొదుపు మహిళలకు



చేస్తున్నట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు మండలం మిత్రాత్మకూరు పగడాలపల్లి గ్రామాల్లో ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు, పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించి ఇక్కడ ఏర్పాటు చేయించడంలో సఫలీకృతం అవుతున్నట్లు తెలిపారు. పేదలకు అండగా ఉండేలా పరిశ్రమలు, పెద్దలను కలుపుకుని పి-4 పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు ముఖ్యమంత్రి అన్ని సున్నా వడ్డీ పథకం. ఉద్యోగ కల్పన, అమలు చేశారని త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్లురాజు, మట్టం శ్రావణి, ప్రధాన కార్యదర్శి అమరేంద్ర, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పంచాయతీల అభివృద్ధిపై శిక్షణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి సూచిక వెర్షన్ 2.0 పై మంగళవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడు తుదని వాకాడు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, ఇంజనీరింగ్ సహాయకులు, ఏఎన్ఎంలు తప్పని సరిగా పాల్గొనవలసిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 11 గంటలకు ప్రారంభమ వుతుందని తెలిపారు. కావున పైసూచించిన ప్రతి ఒక్కరు తప్పని సరిగా హాజరు కావాల్సిందిగా ఎంపీడీవో తెలిపారు.

## 9న మండల సర్వసభ్య సమావేశం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండల సాధారణ సర్వసభ్య సమావేశం బుధవారం 9వ తేదీన నిర్వహించనున్నట్లు కోట మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాయక్ సోమవారం పేర్కొన్నారు. బుధవారం నిర్వహించే ఈ సర్వసభ్య సమావేశానికి ప్రజా ప్రతినిధులు, జడ్పీటీసీ సభ్యులు, అన్నీ శాఖల అధికారులు తప్పని సరిగా పాల్గొనాలన్నారు. అన్నీ శాఖలకు, ప్రజా ప్రతినిధులుకు సమాచారం అందించమన్నారు.

# ఆధ్యాత్మిక గురువులకు ఏక రంగు దుస్తులు పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వీంబ్రహ్మేంద్ర స్వామి ఆచల పరిపూర్ణ ఆశ్రమంలో సోమవారం జరిగిన ముందస్తు గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా ఆధ్యాత్మిక గురువులకు దాతల సహాయంతో ఏక రంగు వస్త్రాలు పంపిణీ చేశారు. బాలిరెడ్డి పాళెం సీతారామధార్మిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు పాలవలస వెంకట సాయికృష్ణ పూర్ణచంద్రరావు, మీనా, అశిత్, ఆముక్త కుటుంబ సభ్యుల దాతృత్వంతో 20మంది గురువులకు ఖరీదైన వస్త్రాలు అందజేశారు. అందులో మహిళా గురువులకు చీర, జాకెట్, పురుషులకు పంచె, టవలు అందించి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం అన్నదానం, తత్వబోధ విచారణ, భజనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీతారామ ధార్మిక సేవా సంస్థ నిర్వాహకులు దీవి అనంతాచార్యులు, ఆశ్రమ నిర్వాహకులు సులభాదేవి(సుభద్రమ్మ), అమలాంబ సమేత పరిపూర్ణానంద స్వామి (కొండయ్య) భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# ఇంజనీరింగ్‌లో కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ పరిధిలో ఈఏపీసెట్-2025కు సంబంధించి ఇంజనీరింగ్ కోర్సులలో ప్రవేశాలకు సోమవారం నుంచి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. ఎస్వీయూ లా కళాశాల భవనంలోను, ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోను కౌన్సిలింగ్ ప్రక్రియకు సంబంధించి హెల్ప్ లైన్ సెంటర్లను ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఈనెల 16వరకు రిజిస్ట్రేషన్, ధృవపత్రాల పరిశీలన చేసుకోవాల్సి ఉండగా, ఈనెల 13 నుంచి 18వ తేదీవరకు వెన్‌ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 19వ తేదీ అప్షన్స్ మార్పుకు అవకాశం ఇస్తూ ఈనెల 22న సీట్ల కేటాయింపు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# కూటమి పాలనపై ప్రజల్లో సంతోషం

- **ప్రజా మద్దతుతో మెరుగైన పాలన**
- **పథకాల అమలుతో ప్రతి ఇంట్లోనూ ఆనందం**
- **సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్**

**సదుం/పుంగనూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని అప్పులపాలైన రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తున్నదన్న నమ్మకం వారిలో నెలకొందని పుంగనూరు నియోజకవర్గంలోని సదుం మండలం చీకల చేను గ్రామం నందు సోమవారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ పాల్గొని ఆయన అన్నారు ఏడాది పాలనలో అందించిన తల్లికి వందనం గ్యాస్ పింఛన్లు పెంపు తదితర పథకాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు అర్హులకు సక్రమంగా చేరుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వానికి ఏడాది పాలన పట్ల జన ఆమోదం లభించిందన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజల మద్దతు కూడగట్టుకొని రానున్న నాలుగేళ్ళలో మరింత మెరుగైన పాలన అందిస్తామన్నారు ప్రజల నుండి అందిన వినతులను వెంటనే పరిష్కరించి సమస్యల పరిష్కార నివేదికను తన దృష్టికి రెండు రోజుల్లో తెలియజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు కేంద్రంలో రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకత్వం ఉన్నందువల్ల అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయన్నారు దీంతో ప్రతి ఇంట్లోనూ ఎదో ఒక ప్రభుత్వ పథకం అందుతుండడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని గత పాలనలో నీరుగారిన అన్ని వ్యవస్థలను అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చొరవతో కూటమినేతల సహకారంతో గాడిన పెడుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మాధవరెడ్డిరెడ్డి ప్రకాశ్ రెడ్డి గవ్వల రమేష్ సీనియర్ టిడిపి నాయకులు సివి రెడ్డి పోలీస్ గిరి శ్రీకాంత్ క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్ రాంబాబు సోమ శేఖర్ బాలాజీ చైతన్య రాయల్ పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.





# "ఆర్కే అబాకస్" విద్యా సంస్థకు.. ఇంటర్నేషనల్ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్‌లో స్థానం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** మొట్టమొదటిసారిగా అబాకస్ విద్యలో వందల సంఖ్యలో విద్యార్థులతో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులో ఆర్కే అబాకస్ సంస్థకు స్థానం లభించింది. సోమవారం స్థానిక యూత్ హాస్టల్ ప్రాంగణంలో "రాపిడ్ అబాకస్ అండ్ వేదిక్ మ్యాథమెటిక్స్" కార్యక్రమంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలలో చిన్నారులు పాల్గొని, అబాకస్, వేదిక్ గణితంపై మౌకిక(ఓరల్) పరీక్షలను ఏకధాటిగా 30 నిమిషాల పాటు సామూహికంగా నిర్వహించారు. ఈ విశిష్ట కార్యక్రమాన్ని లండన్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు శ్రీ బింగి నరేంద్ర గౌడ్,అరుణ్ కుమార్, రవికుమార్ పరిశీలించారు.వారు చిన్నారుల ప్రతిభను స్వయంగా పరీక్షించి, ఆడిషన్, సబ్ట్రాక్షన్, డివిజన్, స్క్వేర్స్, క్యూబ్స్ వంటి అంశాల్లో ఉన్నత నైపుణ్యాలను గుర్తించారు. కార్యక్రమంలో భాగంగా ఆర్కే అబాకస్ సంస్థ చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.."లండన్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మా సంస్థకు స్థానం లభించడం గర్వకారణంగా ఉందని,ఇది మా విద్యార్థుల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే అవకాశంగామారడం ఆనందంగా ఉందన్నారు.సంస్థ డైరెక్టర్ ఆర్.కె విమల మాట్లాడుతూ ఈ అవార్డు మా సంస్థకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని,విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు వారిని ముందంజలో నడిపించిన ఉపాధ్యాయులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాగే మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవడానికి మా వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి, ఐఐటీ తిరుపతి ప్రొఫెసర్ మరియు డీన్ రామకృష్ణ సాయి గోత్రి హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. లండన్ ప్రతినిధుల సమక్షంలో అవార్డుల ప్రదానం జరిగింది.విశిష్ట అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అపుస్మ రాయలసీమ జోనల్ ప్రెసిడెంట్ డా. ఎన్.విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ.."అబాకస్ విద్య చిన్నారుల మేధస్సు వికాసానికి మేలు చేస్తుందనీ,ఈ రికార్డ్ సాధించడం గర్వకారణమన్నారు.అలాగే అపుస్మ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ "అబాకస్" విద్య ప్రతి విద్యార్థికి అవసరం.ఇది వారి భవిష్యత్తుకు బంగారు బాట వేసే విద్య మార్గం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అపుస్మ రాష్ట్ర నాయకుడు డీజీ.రఘు, తిరుపతి జిల్లా నాయకులు ఓ.వీ.ఆర్, రవీందర్ రెడ్డి,సుబ్రహ్మణ్యం రెడ్డి,ఓం ప్రకాష్ రెడ్డి,శ్రీ వెంకటేశ్వర హై స్కూల్ కరస్పాండెంట్ స్ఫూర్తి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పాకోనాటి హరికృష్ణ,అన్నమయ్య డాన్స్ అకాడమీ అధినేతలు డా. శ్రీరామ్ బాబు,వినయ శ్రీ,క్యూర్ సెల్ రవిచంద్రబాబు, ఎస్.కె మార్కెటింగ్స్ అధినేత శశి కుమార్ యాదవ్, ది మాస్టర్ టి అధినేత చిరంజీవి, శ్రీ శుభం ఫ్రూట్ బౌల్ అధినేత్రి సాయి శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వినతుల స్వీకరణ

**– నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగరపాలక కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించిన కమిషనర్ పి నరసింహ ప్రసాద్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. నగరపాలక పరిధిలో పలువురు ప్రజలు తమ సమస్యలపై వినతులను కమిషనరుకు సమర్పించి పరిష్కరించాలని కోరారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను కమిషనర్ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించారు. క్షేత్రస్థాయిలో విచారణ చేసి సత్వరం పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. పీజీ ఆర్ఎస్‌లో అందే ప్రతి ఫిర్యాదుపై తప్పనిసరిగా క్షేత్రస్థాయి విచారణ చేసి నివేదిక సమర్పించాలన్నారు. గతవారం అందిన వినతులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, ఎంహెచ్వో డా. లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# విజయవాడకు వందే భరత్ రైలు కోసం వినతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** బెంగళూరు నుండి విజయవాడకు కుప్పం మీదుగా వందే భారత్ రైలు ఏర్పాటు చేయాలని కుప్పం బిజెపి ఇంచార్జి తులసి నాథ్ రైల్వే ఏజీఎంను కోరారు. సోమవారం కుప్పం రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన రైల్వే ఏజీఎంను కలిసి పలు రైల్వే సమస్యలను వివరించారు. సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం మీదుగా విజయవాడకు వందే భారత్ రైలును ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యం ఉంటుందని రైల్వే ఏజీఎంను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని తులసి నాథ్ తెలిపారు.

## ప్రభుత్వం రుణమాఫీ చేసినా

# రైతులను వేధిస్తున్న తడ సొసైటీ బ్యాంక్ అధికారులు

**తడ, మేజర్ న్యూస్:** గత తెలుగుదేశం పార్టీ హయాంలో 2014 సంవత్సరం నుండి 2019 సంవత్సరం మధ్యకాలం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం ఆనాటి ముఖ్యమంత్రి, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు రుణమాఫీ చేశారు. బ్యాంకులోను, వడ్డీతో సహా 50వేల రూపాయలు లోపు బ్యాంకులో అప్పు ఉన్న రైతులకు వన్ టైం సెటిల్మెంట్ కింద బ్యాంకు రుణం మాఫీ చేస్తూ రుణ ఉపశమన పత్రం రైతులకు అందజేశారు కానీ జిల్లా కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ తడ నందు తడ మండలం వెండ్లూరుపాడు గ్రామానికి చెందిన వేనాటి శోభన్ రెడ్డి అనే రైతుకు 09-08-217 నాటికి వడ్డీ అసలుతో కలిపి 18646 రూపాయలు ప్రభుత్వం పూర్తిగా రుణమాఫీ చేస్తున్నట్టు రుణ ఉపశమన పత్రం రైతుకు అందజేసింది కానీ జిల్లా కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ తడ అధికారులు ప్రభుత్వం రుణమాఫీ చేసిన సమయానికి 3195 రూపాయలు అప్పటినుండి బాకీ ఉందని వడ్డీ అసలు కలిపి 6766 అయినదని మొత్తం చెల్లించాలని రైతును ఇబ్బందులకు గురి చేస్తున్నారు నగదు జమ చేయని యెడల లోను రెన్యువల్ చేయాలని ఒత్తిడి తీసుకొస్తున్నారని వాపోతున్నారు నేను కాక ఇంకా ఇలా ఎంతోమంది రైతులను సొసైటీ బ్యాంక్ మాయల మరాఠీ లెక్కలు చెబుతూ రైతుల వద్ద అధిక సొమ్ము వసూలు చేస్తున్నారని, రైతులు వద్ద కట్టిస్తున్న షేర్ క్యాపిటల్ మాయం చేస్తున్నారని ఇలాంటి వారిపై సంబంధిత అధికారులు స్పందించి జిల్లా కోపరేటివ్ సొసైటీ బ్యాంక్ తడ నందు రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ఆన్లైన్ జరగకముందు మాన్యువల్ రికార్డును పరిశీలించాలని రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించాలని వేండ్లూరుపాడు గ్రామానికి చెందిన రైతు వేనాటి శోభన్ రెడ్డి మీడియా ముందు అధికారులను ప్రాధేయ పడుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ఈ రైతుకు న్యాయం చేస్తారో లేదో వేచి చూడాలి.



# వికటించిన నకిలీ ఆర్ఎంపీ డాక్టర్ వైద్యం

**- మాటలు రాక మూగబోయిన గొంతు**
**- బాధితులపై దురుసుగా ప్రవర్తించిన వైద్యుడు**
**- తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు**

చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్: నకిలీ ఆర్ఎంపీ డాక్టర్ చేసిన వైద్యం వికటించడంతో మాటలు రాక గొంతు మూగ పోవడంతో పాటు శరీరం మొత్తం బుడపలమయం కావడంతో తమకు న్యాయం కావాలంటూ బాధితులు సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కలసి వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం బాధితురాలు కల్పన అలియాస్ కరిష్మా సోదరుడు హరి మీడియాతో మాట్లాడుతూ తాము పలమనేరు నియోజకవర్గం వి కోట మండలంకు చెందిన వారమని, తమ సోదరి కల్పన పలమనేరు మండలం కొలమాసన పల్లికి చెందిన అషరఫ్‌ను వివాహం చేసుకుందని భర్త నాలుగు సంవత్సరాల క్రితం మరణించడంతో తిరిగి పుట్టింటికి చేరుకుందని, ఇటీవల కరిష్మాకు ఆరోగ్య సమస్య తలెత్తడంతో.. వీకోట లోని కృష్ణాపురం మలుపు వద్ద భారత్ ఆసుపత్రి పేరుతో ఆర్ఎంపీ డాక్టర్ గా చలామణి అవుతున్న షేక్ అంజద్ వద్ద చికిత్స చేయించారు. డాక్టర్ ఇచ్చిన మందులను వాడారు.. మందులు వాడిన రెండు రోజులలో కరిష్మాకు మాటలు రాక గొంతు మూగ పోవడంతో పాటు ఒంటిపై దురదలా వచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో తల్లి, సోదరుడు, బంధువులు స్థానిక ప్రభుత్వాసుపత్రి, సమీపం లోని ప్రైవేటు హాస్పిటల్లలో వైద్యం చేయించారు. ఫలితం లేకపోవడంతో బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.. అయితే డాక్టర్లు నకిలీ ఆర్.ఎం.పి డాక్టర్ ఇచ్చిన ప్రిస్క్రిప్షన్ లోని మందులు వాడడం వల్లే కరిష్మాకు ఆరోగ్య సమస్యలు తలత్తేయని తెలపడంతో.. బంధువులు డాక్టర్ వద్దకు వెళ్లి నిలదీయగా.. బాధితురాలు కరిష్మాకు.. ఎయిడ్స్ వ్యాధి ఉందని తప్పుడు ప్రచారం చేసినట్లు బాధితులు తెలిపారు. అతను చేసిన చికిత్సతో తన కుమార్తె సర్వస్వం కోల్పోయిందని తల్లి ఆవేదన చందడంతో పాటు తమకు న్యాయం జరిగే విధంగా.. వైద్య ఖర్చుల నిమిత్తం ఖర్చుపెట్టిన.. 10 లక్షల రూపాయలు డాక్టర్ చెల్లించాలని అలాగే డాక్టర్.. అంజద్‌పై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టర్ కు బాధితులు వినతి పత్రం సమర్పించామన్నారు.







## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

**- చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు**

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 54 ఫిర్యాదులు స్వీకరించినట్లు జిల్లా మణికంఠ చందోలు అన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీ మణికంఠ చందోలును అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ రాజశేఖర రాజు, డి.టి.సి డి.ఎస్పీ రాంబాబు లను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ... ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్పీ అన్నారు. ఈ ఫిర్యాదుల పై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

# విద్యా పురోగతికి అందరూ సమష్టిగా కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** విద్య పురోగతికి అందరూ సమిష్టిగా శ్రమించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో మెగా పిటిఎం 2.0 మార్గ దర్శకాలను వివిధ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యులతో ముందస్తు ఏర్పాట్లు భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 10న నిర్వహించనున్న మెగా పేరెంట్- టీచర్స్ మీట్ ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ తెలిపారుజిల్లాలో సుమారు 36,596 మంది విద్యార్థులు, 178 ప్రైవేటు స్కూల్స్ ఉన్నాయన్నారు. అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, గిరిజన, సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో మెగా పేరెంట్- టీచర్స్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఆయా పాఠశాలల ప్రాంగణాలను సర్వాంగ సుందరంగా అలంకరించి విద్యార్థుల తల్లిదండ్రులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి ఈ సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లా స్థాయిలో ఇన్చార్జి మినిస్టర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంజరుగుతుందన్నారు. జిల్లాలో కూడా సర్పంచ్ మొదలుకొని ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు (ప్రైవేట్, ప్రభుత్వ), జూనియర్ కాలేజీలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య పరస్పర అవగాహన పెంపొందించడానికి ఈకార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఇది ఒక పండుగ వాతావరణంలో, సమగ్ర విద్యా అభివృద్ధికి దోహదపడే విధంగా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 9 గంటలకుప్రారంభమైమధ్యాహ్నం భోజనం సమయం వరకు నిర్వహించడంజరుగుతుందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పిల్లలందరికీ నాణ్యమైన విద్యనూ అందించడానికి విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధిని నిర్ధారించడానికి పాఠశాల విద్య, సమాజ భాగస్వామ్యంతో జూలై, 10న మెగా పిటిఎం2.0 కార్యక్రమం నిర్వహణ, తల్లితండ్రులకు వారి పిల్లల విద్యా పురోగతి, ప్రవర్తన సామజిక సమస్యల గురించి అవగాహన చేసుకోవడానికి మెగా పిటిఎం దోహద పడుతుందని తెలిపారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఒక రోజు మెగా పేరెంట్-టీచర్ మీటింగ్లను వేడుకగా నిర్వహించాలన్నారు. మెగా పిటిఎం తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వారధి, తద్వారా ప్రతి పిల్లవాడికి ఫలితాలను మెరుగుపరచడానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి పని చేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సమగ్ర పురోగతి కార్డులను అందిస్తారు. తద్వారా ప్రతి బిడ్డ విద్యా పురోగతి తెలుసుకుంటారు. ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సమావేశంలో పాఠశాల విద్యాపరమైన పనితీరు, మౌలిక సదుపాయాలు, కార్యాచరణ ప్రణాళికలను తెలియజేస్తారు. సరదా కార్యకలాపాలు, ఆటలు ద్వారా కార్యక్రమంలో పాల్గొన్న అందరి తల్లిదండ్రుల మధ్య స్నేహ భావాన్ని పెంపొందించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కుటుంబ ఫోటో బూత్లు, పాజిటివ్ పేరెంటింగ్ సెషన్లు, ఏక్ పేడ్ మాకే నామ్ భాగంగా గ్రీన్ పాస్పోర్ట్ ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్థులకు మొక్కలు సరఫరా చేయడానికి నమోదు చేసుకోవడానికి 'లీప్ యాప్' అందుబాటులో మానసిక ఆరోగ్యం, డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సందేశాలు, పిల్లల పురోగతిపై ఇంటరాక్టివ్ సెషన్లు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో విద్యాశాఖాధికారి బి.వరలక్ష్మి, డెప్యూటి విద్యాశాఖాధికారి ఎన్. ఇందిరా, ఏపిసి వెంకటరమణ, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు బాసటగా ఎంపీ దగ్గుమళ్ళ

**- సీయం సహాయ నిధి ద్వారా ఆప్తులకు ఆపన్న హస్తం**
**- 8 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎంపీ**



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటు పరిధిలోని పలు బాధిత కుటుంబాలకు బాసటగా నిలిచారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఆపదలో ఉన్న ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎనిమిది మంది బాదితులకు సుమారు 13,27,560 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు. చిత్తూరులోని ఎంపీ కార్యాలయంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కృషిని, పేద ప్రజల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉన్న చిత్తశుద్ధిని వివరించారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పొందిన వారిలో పెనుమూరు మండలం, పెలితళ్లు గ్రామానికి చెందిన యన్.నాథముని 42,746, జీడీ నెల్లూరు మండలం, వింజం గ్రామానికి చెందిన కె.మోహన్ రెడ్డి 44,195, ఐరాల మండలం, పొలకల గ్రామానికి చెందిన బేబీ ప్రత్యూష 35,917, పుంగనూరు, తేరువీధికి చెందిన బి.విజయకుమార్ 2,00,000, ఐరాల మండలం, ఐరాల గ్రామానికి చెందిన రాజారెడ్డి 1,15000,వెదురు కుప్పం మండలం పెరుమళ్ళపల్లి గ్రామానికి చెందిన రవిబాబు 2,09,945, చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 190 రామా పురానికి చెందిన దేవేంద్ర బాబు 51,385, తిరుపతి రూరల్ మండలం, మల్లంగుంట గ్రామానికి చెందిన జి. గిరిబాబు 6,28,372 ఉన్నారు. కష్టాలలో ఉన్న వారందరికీ అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు ఈ సందర్భంగా బాదిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి. ప్రజల కష్టాలు తెలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు లాంటి వారు చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

## ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** చిత్తూరు కలెక్టర్ బంగ్లాలో ప్రహరీ నిర్మాణానికి సోమవారం ఉదయం కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ లు భూమి పూజ చేశారు. నగరంలో రహదారుల విస్తరణలో భాగంగా రైల్వే పై వంతెన నుంచి కొంగారెడ్డిపల్లి వరకు రోడ్డు విస్తరణ కోసం కలెక్టర్ బంగ్లాకు సంబంధించిన స్థలాన్ని కేటాయించారు. వంద అడుగుల మేర రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలాన్ని కేటాయించడంతో ప్రస్తుతం ఉన్న ప్రహరీ కంటే లోపల మరో ప్రహరీని నిర్మించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా 210మీ మేర ప్రహరీ నిర్మాణానికి కలెక్టర్, ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నరసింహప్రసాద్, ఎంఈ వెంకటరామిరెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఏఈ లోకేష్ పాల్గొన్నారు.



## ప్రత్యేక అలంకరణలోశ్రీ కొండమల్లీ శ్వర స్వామి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ అండ్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు. సోమవారం శ్రీ కొండమల్లీ శ్వర స్వామినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి అభిషేక పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అక్కడే ఉన్న పంచముఖ ఆంజనేయస్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వహులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు.

## సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ కొత్తపేటలోని 13వార్డులో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కుప్పం మున్సిపల్ టిడిపి అధ్యక్షులు కడ అడ్వైజరీ సభ్యులు ఎస్ .రాజ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, కో క్లస్టర్ ఇంచార్జ్ తిరుమగళ్, కొత్తపేట ఇంచార్జ్ అప్పు (ముకేష్), మైనార్టీ నాయకులు అన్సర్ భాయ్‌లు నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి ప్రజలకు సంవత్సర కాలంలో అందించిన సంక్షేమ పథకాల వివరాలు, అభివృద్ధి గురించి తెలియచేశారు. ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, వరదరాజులు, హరినాథ్ గౌడ్, సురేష్, మురళి, లోకేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి సాధించాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సాదించాలని తహశీల్దార్ నాగరాజ అన్నారు. కార్వేటి నగరం తాసిల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి సాధించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. కార్వేటి నగరం తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం వచ్చే సమస్యలపై దృష్టి సాధించాలన్నారు. ఈ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తెదేపా నేతకు త్రుటిలో తప్పిన ప్రమాదం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని అక్కగారిపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి రవికుమార్ వారి దంపతులకు త్రుటిలో తప్పిన ప్రమాదం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు అక్కగారిపేట గ్రామానికి చెందిన పసుపులేటి రవి కుమార్ వారి సతీమణి ఇద్దరు కలిసి చెన్నై నుండి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మండలంలోని టెంకాయతోపు వద్ద జాతీయ రహదారి పై ముందు వెళ్తున్న లారీ ఉన్నట్టు ఉండి బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న కార్ ముందు ఉన్న లారీ వెనుకభాగంలో ఢీ కొంది. ఈ ప్రమాదంలో కార్ లో ప్రయాణిస్తున్న వారు ప్రాణపాయ స్థితిలో నుండి బయటపడడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.కార్ ముందు భాగం మాత్రం పూర్తిగా దెబ్బతింది.

## దూరవిద్య కోర్సుల్లో ప్రవేశాలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ డీడీఈ ఆధ్వర్యంలో పలు పీజీ, డిప్లొమో కోర్సులలో ప్రవేశాలకు సోమవారం నుంచి ఆన్లైన్ ధరఖాస్తులు ప్రారంభమయ్యాయి. ఆసక్తిగల అభ్యర్థులు ఎస్వీయూ డీడీఈ అధికారిక వెబ్సైట్ ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వర్సిటీ అధికారులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9177220642, 9705105270 నంబర్లను సంప్రదించాలని సూచించారు. అలాగే శ్రీపద్మావతి మహిళా వర్సిటీలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఎంఏ తెలుగు, ఎంకామ్, డిప్లొమో ఇన్ మ్యూజిక్ కోర్సులకు ఆన్లైన్ ధరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదలైంది. ఆసక్తిగల మహిళా అభ్యర్థులు వచ్చేనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు మహిళా వర్సిటీ అధికారిక వెబ్సైట్ ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలం సొరకాయలపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బదిలీ వెళ్ళిన ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జయసుధ, ఉపాధ్యాయులు నళిని, దామోదరం, రామాంజనేయులు, బాలాజీ కుమార్ లకు పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు ఘనంగా సన్మానించారు సోమవారం సొరకాయల పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు నిస్వార్థంగా విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు ను విద్యార్థులు జీవితాంతం గుర్తుంచుకొని ఉంటారు ఉపాధ్యాయులు తమ గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి విద్యార్థులు తల్లిదండ్రులు మనలను పొందాలన్నారు.

## బాబు పాలనలో షూరిటీ లేదు... పథకాలకు గ్యారెంటీ లేదు

### – ఉప ముఖ్యమంత్రి కలత్తూరు నారాయణస్వామి



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** "బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ' పేరుతో... చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తు చేస్తూ రాష్ట్ర ప్రజలు నట్టేట ముస్తున్న ఈ చంద్రబాబు పాలను చమర గీతం పాడాలని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కలత్తూరు నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం పెనుమూరు పులిగుండు వద్ద కళ్యాణ మండపంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహా సముద్రం దయాసగర్ రెడ్డి అధ్యక్షతన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి కృపా లక్ష్మి ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి నుంచి వార్డు, గ్రామస్థాయి వరకు రాష్ట్ర ప్రజలను చంద్రబాబు నాయుడు అపద్దపు మోసపూరిత హామీలను గద్దెనెక్కి మ్యానిఫేట్ తో మోసగించిన సందర్భంగా ఇంటింటికి వంచన కార్యక్రమాన్ని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. నేడు అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనంలో 50 శాతం మంది అర్హులకు పథకాల ఇవ్వకుండా ఎగ్గొట్టారని, పాఠశాలలు ప్రారంభమై ఇప్పటికీ పూర్తిగా యూనిఫాంలు, స్కూలు బ్యాగులు, షూస్ ఇవ్వలేదన్నారు. అనంతరం విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేడు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏ ఒక్క చిన్న పని చేసుకోవాలన్న పసుపు గుర్తు ఉన్న వారికే అధికారులు పనులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కామసాని విజయ్ కుమార్ రెడ్డి, మండల ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి, మండల జడ్పిటిసి సభ్యుడు దొరస్వామి యాదవ్, మాజీ మండల కన్వీనర్ మహాసముద్రం సురేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ద్రాక్షాయని, మాజీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, కామసాని లోకేష్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కనికాపురం సర్పంచ్ మునిరత్నం రెడ్డి,మనోహర్ ,దాము ,రవి, ఉమాపతి, గురుమూర్తి ,లక్ష్మీపతి, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో రాజకుమార్

### – మాకు తల్లికి వందనం నగదు పడింది
### – విద్యార్థుల తల్లులు హర్షం



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపల్ పరిధిలో టీడీపీ మున్సిపల్ అధ్యక్షులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగు దేశం ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా "సుపరిపాలనలో తొలి అడుగు" డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ ఏడాదిలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేశారు. తమకు తల్లికి వందనం నగదు పడింది అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు రాజ్ కుమార్ తో వారు హర్షం వ్యక్తం చేసారు.అనంతరం భవిష్యత్‌లో అమలు జరిగే కార్యక్రమాలను గ్రామస్థులకు తెలియజేశారు. అనంతరం రాజ్ కుమార్ మాట్లాడుతూ పింఛన్ల మొత్తం పెంపు, అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం, ఉచితంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం, ఉచిత ఇసుక, సన్న బియ్యంతో విద్యార్థులకు భోజనం, డీఎస్సీ, రేషన్ షాపులు పునఃప్రారంభం, రహదారులు, గోశాలల నిర్మాణం, కంటైనర్ ఆసుపత్రుల ఏర్పాటు వంటి విషయాలను ప్రజలకు తెలియజేశారు. ఏడాది పాలనలో నమోదు చేసిన విజయాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, రానున్న రోజుల్లో చేయబోయే కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కొత్తపేట ఇన్చార్జి అప్పు(ముఖేష్), టిఎన్ఎస్ఎఫ్ మునెప్ప, తిరుమగళ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ కి వీడ్కోలు పలికిన అంజూరు చక్రధర్



**బుచ్చినాయుడుకండ్రిగ మేజర్‌న్యూస్:** నెల్లూరు పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణం అవుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి వర్యులు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్‌ని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం నందు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ మర్యాద పూర్వకంగా కలిసి, శ్రీకాళహస్తి ఈశ్వర స్వామి ప్రసాదాలు అందజేసి వీడ్కోలు పలకడం జరిగింది.

## ఘనంగా మృత్యుంజయ పూజలు



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం మృత్యుంజయ పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని స్వామివారికి విశేష అభిషేకాలు, హారతులుతో పూజలు జరిపారు. స్వామివారికి విశేష అలంకరణలు చేశారు. భక్తుల పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

## 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి




**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** జూలై 9న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఐఎఫ్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ పిలుపునిచ్చారు.ఈ మేరకు సోమవారం నారాయణపురం లోని ఐఎఫ్టీయు కార్యాలయంలో సమ్మెకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ రైతు, కార్మిక వ్యతిరేఖవిధానాలతో కేంద్రంలోని బాజాపా ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంభిస్తోందన్నారు. నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని,నూతన వ్యవసాయమార్కెటింగ్ చట్టాన్ని ఉపసంహరించాలని, కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో కార్మిక,ఉద్యోగ, రైతులు చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడం జరుగుతోందని చెప్పారు.సమ్మె ద్వారా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామిశెట్టి వెంకయ్య మాట్లాడుతూ దేశ సంపదను కార్పొరేట్, పెట్టుబడిదారులకు రైతులను, కార్మికులను బానిసలుగా చేసే దుర్మార్గపు చర్యలకు కేంద్ర పాల్పడుతోందని దీనికి వ్యతిరేకంగా జరిగే సమ్మెలో రైతులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఐఎఫ్టీయు నగర కన్వీనర్ లోకేష్ మాట్లాడుతూ 9వ తేదీ ఉదయం 9.30 గంటలకు అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఐఎఫ్టియు, సిఐటియు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరుగు ర్యాలీలో కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకే ఎంఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు పి.వెంకటరత్నం,పిఓడబ్ల్యు జిల్లా కన్వినర్ అరుణ, అంగన్ వాడీ వర్కర్స్ ఫెడరేషన్ నగర అధ్యక్షురాలు సుజాత, నాయకురాలు గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణయ్య మృతి బాధాకరం... ఎమ్మెల్యే పులివర్తి నాని

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎన్, గంగరాజు తండ్రి ఎన్, కృష్ణయ్య మృతి బాధాకరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. సోమవారం నెత్త కుప్పంలో కృష్ణయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, జెడి జగన్ రాయల్, కోటేశ్వర్ రెడ్డి,కోర హరి ప్రసాద్ నాయుడు, ముని రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి మాధవయ్య రాయల్ , మాజీ ఎంపీపీ కేసులు నాయుడు, సురేంద్ర నాయుడు, ధనంజయులు రెడ్డి, జవాది ప్రకాష్ యాదవ్, సిద్దయ్య యాదవ్, సోము రాయల్, వెంకటేష్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి అపార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శివాలయంలో సోమవారం పూజలు



**చౌడేపల్లి రూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లి శ్రీ అభీష్టత మృత్యుంజయ స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. మహేష్ లు ఉదయాన్నే పరమ శివునికి విశేషాభిషేకం అలంకరణ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి కాకుండా తమిళనాడు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి అభిషేక పూజలో పాల్గొన్నారు. వారందరికీ పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## డేటీ ఎంట్రీ ఆపరేటర్ కోర్సులో ఉచిత శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయం ఆధ్వర్యంలో డొమెస్టిక్ డెటా ఎంట్రీ ఆపరేటర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటీవ్ కోర్సులో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు కార్యాలయ అధికారి టి.శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్సీ ఉత్తీర్ణత ఆపైన విద్యార్హతలు కలిగి 18 ఏళ్ల వయస్సు నుంచి 35 ఏళ్ల లోపు ఉన్న మహిళ, పురుష అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. 390 గంటల కాలవ్యవధిగల ఈ కోర్సులలో చేరేందుకు ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 14వ తేదీలోపు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్తో పాటు మరిన్ని వివరాలకోసం 9533889902 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## వైఎస్సార్ జయంతిలో అందరూ పాల్గొనాలి

### – తడ మండల కన్వీనర్ కెలవి ఆర్ముగం



**తడ, మేజర్ న్యూస్:** నేడు జరగబోవు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో తడ మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్త ఉదయం 9:00 గంటలకు లిస్వర్గీయ డా "వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మన ప్రియతమ నాయకులు సూళ్లూరుపేట నియోజక వర్గ ఇంచార్జ్, మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య పిలుపు మేరకు మండలంలోని తడ కండ్రిగ పంచాయతీ పరిధిలోని బొడిలింగాలపాడు వద్దనున్నలివై ఎస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగును అనంతరం తడ గవర్నమెంట్ హాస్పిటల్ నందు పండ్లు బ్రెడ్డు పంపిణీ కార్యక్రమం కూడా ఉంటుంది కావున తడ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని తడ మండల కన్వీనర్, తడ సర్పంచ్ కెలవి ఆర్ముగం కోరారు.



## శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వరాలయం అనుబంధంగా చెన్నై మార్గంలో వెలసిన ధర్మరాజు స్వామి ఆలయంలో సోమవారం ధ్వజావరోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన అగ్నిగుండం మహెూత్సవంతో వార్షికోత్సవాలు వైభవంగా ముగిశాయి. మహాభారత సంగ్రామంలో పాండవులతో జరిగిన యుద్ధంలో ఆశు వులు బాసిన కౌరవులకు ఆలయ అర్చకులు పిండ ప్రధానం నిర్వహించారు. ధ్వజారోహణం సందర్భంగా ప్రత్యేక పూజల అనంతరం ధ్వజస్తంభానికి కట్టిన చీరలను కిందికి దించారు. ఈ సందర్భంగా ద్రౌపతి, అర్జునుడు, శ్రీకృష్ణుడు ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు.



# అంధులు క్రీడల్లో రాణించాలి

### – జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** అందులను క్రికెట్లో రాణించాలని జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తుమ్మలగుంట లోని కెవిఎస్ పార్క్ లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ ఫర్ ది బ్లైండ్ ఆధ్వ ర్యంలో నాలుగు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్రికెట్ అసోసియేషన్ బ్లైండ్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్ డేవిడ్ జాన్ ,భారత జాతీయ అంధ క్రికెట్ జట్టుకు ప్రస్తుత కెప్టెన్ అర్జున అవార్డు గ్రహీత అజయ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధులు అన్ని విధాలా సమర్థులే వారికి సరైన మార్గదర్శనం, శిక్షణ, అవసరమైన వనరులు అందితే వారు అంతర్జాతీయ స్థాయిలోనూ రాణించగలు గుతారని క్రీడలు శక్తిని మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసాన్ని కూడా పెంపొందిస్తాయి ఈ కారణంగా అంధులకు ప్రత్యేక క్రీడా మైదానాలు, శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలి అని తెలిపారు.ఆంధ్ర నుండి ఆరు జిల్లాల జట్లు ఇందులో పాల్గొంటారని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ద్వారా క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వెళ్లేందుకు ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ తిరుపతి ప్రెసిడెంట్ శేష సాయి, గట్ల ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, విద్యంగా సేవా సమితి ప్రెసిడెంట్ ముని లక్ష్మి క్రీడాకారులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే నివారణ సాధ్యం



**ఓజిలి, మేజర్‌న్యూస్:** క్యాన్సర్ ను ముందుగానే గుర్తిస్తే నివారణ సాధ్యమవుతుందని వైద్యులు డాక్టర్ హిమజ తెలియ జేశారు. తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో సోమవారం ఓజిలి మండల కేంద్రంలోని సచివాలయంలో మండల ప్రజలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని డాక్టర్ హిమజ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు. ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిబిరంలో రొమ్ము,నోటి, గర్భాశయ క్యాన్సర్ని ప్రారంభ దశలో కనుగొనడానికి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా దాదాపు 73 మందికి ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరిగిందని ప్రజల అందరికి క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె తిరుపతి స్విమ్స్ వారు ఏర్పాటు చేసిన కేన్సర్ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్ధారణ వైద్యశిబిరాన్ని స్థానిక నాయకులు ,ఆమె ప్రారంభించారు. అధునాతన పరికరాలతో కేన్సర్ నిర్ధారణ పరీక్షలను ఉచితంగా చేస్తున్నారని, అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హిమజమాట్లాడుతూ మనిషి శరీరంలో ఎక్కడైనా అసంబద్ధమైన రక్తస్రావం, ఎంతకి తగ్గని, పుండు, బరువు తగ్గడం,మూల మూత్ర విసర్జనా పద్ధతులలో మార్పులు ఏర్పడటం, మహిళలో రొమ్ము, మనుష్యుల్లోని ఏ శరీరం భాగంలోనైనా గడ్డ, ఎంతకీ తగ్గని దగ్గు, పుట్టుమచ్చలతో మార్పులు రావడం, గొంతు ద్వారా సరైన రీతిలో మింగలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తే అది క్యాన్సర్ వ్యాధికి సంకేతాలుగా భావించి వైద్య నిపుణులను సంప్రదించాలని సూచించారు. ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులో పాల్గొని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈసదుపాయాన్ని ప్రజలు వినియోగించునకోవాలని డాక్టర్ .హిమజ కోరారు. ఈ కార్యక్రమంలో సిమ్స్ ఆసుపత్రి సిబ్బంది, సిహెచ్ఓ సుబ్బరామయ్య , సూపర్‌వైజర్లు – సాయిరామ్ కిషోర్ , సరస్వతి ,ఎం ఎల్ హెచ్ పిలు , ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్యటనను విజయవంతం చేద్దాం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ నేడు తాల్వాయిపాడు, పెన్నేపల్లి, కానూరు, చావలి చెక్ పోస్ట్, శిరసనంబేడు గ్రామానికి విచేస్తున్న సందర్బంగా ఎమ్మెల్యే నెలవల విజయ్ శ్రీ పర్యటనను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి,మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వేలూరు కళ్యాణ్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు,కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## భరతనాట్యంలో వరల్డ్ రికార్డు సాధించిన తిరుపతి విద్యార్థులు..

**తిరుపతిసిటీ, మేజర్‌న్యూస్:** తమిళనాడులోని సేలం వద్ద గల కైలాస మానస సరోవరం స్కూల్ గ్రౌండ్ నందు ఇంటర్ నేషనల్ టైమ్స్ అండ్ వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో భరత నాట్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ భరత నాట్య కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు విచ్చేశారు. ఈ భరతనాట్య పోటీలలో తిరుపతి విద్యార్థినిలు నటరాజ స్వామి ఆకారంలో విరామం లేకుండా 27 నిమిషాల 32 సెకండ్లు నృత్యం చేసి వరల్డ్ రికార్డు సాధించారు.ఇందులో తిరుపతి రూరల్ మండలం స్టాఫ్ క్వాటర్స్ నందు గల శ్రీ కళ్యాణి నాట్య కళా క్షేత్రం అధ్యాపకురాలు కె.కీర్తి వద్ద నాట్యం అభ్యసించిన తిరుపతికి చెందిన విద్యార్థులు సింహల లేక్షణ సాయి,కందుల హవిష, బి. ప్రశ్విత సి.కేతనలు పాల్గొని వరల్డ్ రికార్డు సాధించారు.వీరికి ఇంటర్ నేషనల్ టైమ్స్ అండ్ వరల్డ్ రికార్డ్స్ వారు ప్రశంస పత్రాలు, బహుమతులు అందచేసి సత్కరించారు.

## లా కళాశాలలపై చర్యలు తీసుకోండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** విద్యార్థుల నుంచి అనధికార ఫీజుల పేరుతో రాబందులులా పీక్కుతింటు న్న ఎస్వీయూ పరిధిలోని లా కళాశాలలపై చర్యలు తీసుకోవాలి విద్యార్థి, బీసీ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వీసీ అప్పారావును కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడు తూ జిల్లాలో పలు లా కాలేజీలు ప్రభుత్వ నిబంధనలకు విరుదంగా విద్యార్థుల నుం చి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేయడం దారుణమన్నారు. ఫీజులు కట్టిన విద్యార్థులకు ఎటువంటి పేమెంట్ బిల్లులు సైతం ఇవ్వ కుండా నిలువు దోపిడికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి లా కాలేజీలపై పూర్తి స్థాయి విచారణ జరిపి అక్రమంగా వసూళ్లు చేసి ఫీజును విద్యార్థులకు తిరిగి ఇప్పిం చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వి ద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. వినతి ఇచ్చిన వారిలో ఎస్వీయూ వైకాపా విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రేమ్ కుమా ర్, ఎన్ఎస్యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు అమృత తేజ్, సీమాంధ్ర విద్యార్థి సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు సురేష్, బీడీవీఎస్ అధ్యక్షులు యు గంధర్, ఏపీవీ హెచ్ఎస్ కార్యదర్శి మునస్వామి, బాలాజీ, మహేష్, లిఖిత్, పవన్‌విజయ్, సునీల్, బోస్, ప్రణదీప్, వరుణ్ ఉన్నారు.



# రాష్ట్రం విధ్వంసం నుండి వికాసం వైపుకు పరుగులు తీస్తోంది

**రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**
**పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి పరిచయ వేదికపై మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు**

**సత్యవేడు మేజర్‌న్యూస్:** గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రం 40 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిందని. ప్రస్తుతం తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సుపరిపాలన వైపు అడుగులు వేస్తుందని, అందుకే ఒక



సంవత్సర సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజలకు వివరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కార్యక్రమాన్ని చేపడుతున్నామని, కూటమి ప్రభుత్వ లక్ష్యం, సంకల్పం అభివృద్ధి సంక్షేమలతో సుపరిపాలన అందించడమేనని, అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్యవేడు నియోజకవర్గ ప్రత్యేక పరిస్థితుల్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు భరోసా ఇవ్వడం కోసం శంకర్ రెడ్డిని సత్యవేడు నియోజకవర్గ పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్గా నియమించడం జరిగిందని రాష్ట్ర అధినాయకత్వం ఆదేశాలను ప్రతి కార్యకర్త దృష్టిలో పెట్టుకొని పార్టీని నియోజకవర్గంలో పటిష్టంగా బలపరచాలని కోరారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న సత్యవేడు నియోజకవర్గం ఎన్నికల అబ్జర్వర్ శ్రీపతి బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమం ప్రజలకు తెలియాలని గడపగడపకు వెళ్ళమని మా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని కచ్చితంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమం ప్రజలకు కచ్చితంగా తెలియాలని అభివృద్ధిలో మరోవైపు సంక్షేమంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం రాజీ పడే ప్రసక్తే లేదని బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా,సామాజికంగా ఆర్థికంగా ఎదగాలనేదే ముఖ్యమంత్రి సంకల్పమని నూతనంగా అధిష్టానం నియమించిన శంకర్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని పార్టీని నియోజకవర్గంలో పటిష్టంగా నిలబెట్టాలని కార్యకర్తలకు తెలిపారు. పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక ఊబిలో కూరుకుపోయిందని ఆ లోటును తీరుస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వం ఓవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి లో ప్రభుత్వం చేస్తున్న ప్రతి కార్యక్రమం ప్రజలకు తెలియాలని గడప గడపకు వివరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారని నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులతో కార్యకర్తలతో గడప గడప వెళ్లి కూటమి ప్రభుత్వం లక్ష్యం సంకల్పం వివరిస్తానని, సత్యవేడు నియో జకవర్గంలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తనను పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్గా నియమించినందుకు ముఖ్యమంత్రికి, మా ప్రియతమ నాయకుడు మంత్రి నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా నియోజకవర్గంలో ప్రతి కార్య కర్తకు కచ్చితంగా భరోసా ఇస్తున్నానని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నాయకులతో కలిసి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అధ్యక్షులు, నరసింహా యాదవ్, మాజీ ఎమ్మెల్యే హేమలత, అర్బన్ ఫైనస్ అండ్ ఇన్ఫ్రాస్టకచర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చందన స్రవంతి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక అవసరాలు గల పిల్లలపై ప్రత్యేక దృష్టి సారిద్దాం

**కేవీబీ.పురం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని తిరుపతి జిల్లా సమగ్ర శిక్షణ ఈ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ఏఎల్ఎస్ఓ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ నాయుడు కెవిబి పురం భవిత కార్యాలయమును సందర్శించారు. అనంతరం ఐ ఈ కోఆర్డినేట్ చంద్రశేఖర్ రెడ్డి సిడబ్ల్యూఎస్ఎన్ పిల్లల సామర్థ్యాలను పరిశీలించి తరువాత రికార్డులను పరిశీలించారు. సిడబ్ల్యూఎస్ఎన్ నమోదును పెంచాలని సూచించారు. ఫిజియోథెరపీ కార్యక్రమాన్ని పరిశీలించి ఫిజియోథెరపీ యాక్టివిటీస్ క్రమం తప్పకుండా



ప్రతి ఒక్క పిల్లవాడు ప్రతి మంగళవారం జరిపించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.. అలాగే భవిత ఉపాధ్యాయులైన కే నవీన్ బాబు, జై శంకర్, ఫిజియోథెరపిస్ట్ జ్ఞాన శేఖర్‌లకు భవిత పాఠశాల అభివృద్ధికై సూచనలు అందించారు. తర్వాత ఏఎల్ ఎస్ఓ చంద్రశేఖర్‌నాయుడు బడిబయట ఉన్నటువంటి పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమంలో భాగంగా కెవిబిపురం, కళత్తూరు ప్రాంతాలలో విద్యార్థులను చైతన్యపరిచారు. అనంతరం ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు యొక్క ఉపాధ్యాయుల బృందం పిల్లల ప్రయాణ సౌకర్యానికై అలవెన్స్‌లను సకాలంలో అందించవలసినదిగా కోరారు. తాము ప్రత్యేక అవసరాల కలిగిన పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలకు వచ్చే విధముగా తోడ్పడతామని, ఎన్రోల్‌మెంట్ను పెంచుతామని అధికారులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు టీ.లక్ష్మీపతి, ఆర్.రవికుమార్, సిఆర్‌సి ప్రధానోపాధ్యాయులు కె.సురేష్, సీఆర్పీలు వి.సూపర్, రవి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్ : 9346318232 | ఫోన్ నెంబర్ : 6301107116 |

## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

| కె.సురేష్‌బాబు | ఎన్.లక్ష్మినారాయణ |
|---|---|
| (బ్రాంచ్ మేనేజర్) | (రీజనల్ మేనేజర్) |
| ఫోన్ నెంబర్: 9346318232 | ఫోన్ నెంబర్: 6301107116 |

# ఆగస్టు 7న జాతీయ ఓబీసీ మహాసభ

**బీసీలకు జనాభా దామాషా ప్రకారం కావాల్సిన రిజర్వేషన్లు కల్పించాలి**
**ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు కావాలి**
**ఏపీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**తిరుపతి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై



చర్చించడంతో పాటు బీసీ డిమాండ్ల సాధన లక్ష్యంగా గోవాలో ఆగస్టు 7వ తేదీన జాతీయ ఓబీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం శ్రీపద్మావతి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గోవా రాష్ట్రంలోని శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో చేపట్టే ఓబీసీ జాతీయ మహాసభకు దేశ ప్రదాని మోడీతో పాటు దేశంలోని 20 రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీ హాజరు కానున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా అత్యధిక జనాభా కలిగిన బీసీలకు జనాభా దామాషా ప్రకారం కావాల్సిన రిజర్వేషన్లు కల్పించాలని, ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభ గణనతో పాటు కులగున చేపట్టాలని బీసీలు దేశ వ్యాప్తంగా అనేక పోరాటాలు నేపట్టినా పాలకులు పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 21న జరిగే పార్లమెంట్ సమావేశాలలో బీసీ బిల్లుపై చర్చించి చట్టసభల్లో బీసీలకు 50శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రం జనగణనతో పాటు కులగణన చేయడానికి ముందుకు రావడం స్వాగతిస్తున్నామని, అయితే కులగణనకు సంబంధించిన మార్గదర్శకాలను రూపొందించి 2026లోనే పూర్తి చేయాలని కోరారు. బీసీ మహిళలకు 50 శాతం సబ్ కోటా జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను పెంచాలన్నారు. దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు విధించిన 50శాతం పరిమితిని ఎత్తివేసి కులగణన ఆధారంగా జనాభా ప్రాదికపతికన బీసీ రిజర్వేషన్లను పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరి క్రాంతికుమార్ మాట్లాడుతూ ఆది నుంచి పాలకులు బీసీలను ఓటు బ్యాంక్ వినియోగించుకుంటూ అణచివేతకు గురి చేస్తున్నారని వాపోయారు. బీసీ సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీలందరూ ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఆగస్టు 7న జరిగే జాతీయ ఓబీసీ మహాసభలు జాతీయ స్థాయి ఓబీసీ ఉద్యమాన్ని పటిష్టం చేసేందుకు మండల తరహాలో మరో ఉద్యమాన్ని దేశంలో తీసుకురావడానికి బీసీలంతా సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రఘుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ పాల్గొన్నారు.



## రాజుల కండ్రిగలో తాగునీటి సమస్య పరిష్కారం

**ఏర్పేడు మేజర్ న్యూస్:** ఏర్పేడు మండలం మడిబాక గ్రామపంచాయతీ రాజుల కండ్రిగ గ్రామంలో కొద్ది రోజులుగా గ్రామస్తులు నీటి సమస్యతో సతమతమౌతున్నారు. ఈ సమస్య ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి గ్రామస్థులు తీసుకుని పోగా స్పందించి ఏర్పేడు మండల ఎంపీడీఓ సౌభాగ్యమ్మకి చరవాణి ద్వారా తెల్పి వెంటనే బోర్ మోటార్ బిగించి పరిష్కరించడం జరిగింది. రాజులకండ్రిగ గ్రామస్థులు ఎమ్మెల్యేకి ఏర్పేడు మండలాధ్యక్షుడు పేరం నాగరాజు నాయుడుకి ధన్యవాదాలు తెలిపి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజులకండ్రిగ టీడీపీ క్లస్టర్ గుండ్రాజు మురళి రాజు,సూరప సుబ్రమణ్యంరాజు,ఇంద్రశేఖర్ పాల్గొన్నారు.



కొల్లాగుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



కార్వేటి నగరం (మేజర్ న్యూస్) : మండలం కొల్లాగుంట గ్రామపంచాయతీ కొల్లా గుంట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆరోగ్యశ్రీ ప్రధాత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను గ్రామ అధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమమునకు కార్వేటి నగరం మండలం ఇంచార్జి జిల్లా సీనియర్ నాయకులు వెంకటాచలం మాదిగ , కో.ఇంచార్జ్ కొల్లాగుంట సుమన్ ముఖ్య అతిధులుగా విచ్చేసినారు. ఉద్యమం స్థాపించి 31 సంవత్సరాల తర్వాత కార్వేటి నగరం మండలంలో మొదటిసారిగా మండల ఇన్చార్జ్ వెంకటాచలం మాదిగ ఎం ఆర్ పి ఎస్ జండా ఆవిష్కరించబడినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రెసిడెంట్ బాలాజీ వైస్ ప్రెసిడెంట్ మహేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం ఉదయం జలవనురుల శాఖ కార్యాలయం సమీపంలో మందుబాబులు మద్యం సేవించి కార్యాలయం ఆవరణలోనే మధ్య సీసాలు వదిలేసి వెళ్లిపోయారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆవరణలో శుభ్రంగా ఉంచుకోవాల్సిన ప్రజలు మద్యం సేవించి వదిలి వెళ్లిపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్థానికులు వాపోతున్నారు.



## డిప్యూటీ ఎంపీడీఓగా మధుసూదన్



**కార్వేటినగరం మేజర్న్యూస్:** మండలంలోని డిప్యూటీ ఎంపీడీవోగా మధుసూదన్ పర్యవే బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేస్తున్న లక్ష్మీపతి బదిలీపై నింద్ర మండలం కు బదిలీపై వెళ్లారు. ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవోగా నాగరత్నమ్మ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. మధుసూదన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇతను జడ్పీ ఆఫీస్ లో పనిచేసిన మధుసూదన్ ప్రమోషన్ పై కార్వేటినగరం డిప్యూటీ ఎంపీడీవో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అనంతరం ఎంపీడీవో చంద్రమౌళికి కలిసి సన్మానించారు.

## రెపరెపలాడిన ఎమ్మార్పీఎస్ జెండా

**- ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు**

**చౌడపల్లి రూరల్, మేజర్న్యూస్:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు వైభవంగా జరిగినాయి. మండలం ఇంచార్జ్ పగడాల గోవిందు ముత్యాల వెంకటరమణ( చిట్టి) ఆధ్వర్యంలో చౌడేపల్లి మండలం కోటూరు గ్రామంలో కోటూరు మల్లికార్జున అధ్యక్షతన జండా ఆవిష్కరణ కేకు కట్ చేయడం జరిగినది. ఇందులో పలగాలపల్లి రెడ్డన్న, శేఖర పందిళ్ళపల్లి దిగవింటి సుబ్రహ్మణ్యం ఏ సుబ్రహ్మణ్యం ఆర్ సుబ్రహ్మణ్యం గంగలప్ప బుజ్జన్న కోటూరు గ్రామ ప్రజలు రాజేష్ గణేష్ దుర్గాప్రసాద్ వెంకటేష్ లోకేష్ నరసింహులు అలివేలు ఆదికేశవ కృష్ణప్ప భాగ్యమ్మ మహీధర్ అనురాధ గాయత్రి సునీత గంగమ్మ లక్ష్మీదేవి శివప్ప వెంకటరమణ మంజు భరద్వాజ్ లాస్య కావ్య తదితరులు పాల్గొన్నారు.



8 జూలై 2025

# ఆగస్టు 9,10 న నగరిలో జరిగే సిపిఐ చిత్తూరు జిల్లా 24 మహాసభలు జయప్రదం కోసం కార్యకర్తలు సిద్ధం కావాలి

**- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రామ నాయుడు పిలుపు**

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి సందర్భంగా జరుగుతున్న 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త కంకణ బద్ధులై కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు పిలుపు ఇచ్చారు, సోమవారం చిత్తూరు పార్టీ కార్యాలయంలో అధ్యక్షతన జరిగిన సిపిఐ జిల్లా సమితి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు అజెండా ప్రాధాన్యతను కార్యకర్తలకు వివరించారు.ఈ సందర్భంగా ఏ.రామానాయుడు మాట్లాడుతూ ....సిపిఐ వామపక్ష ఉద్యమాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సకల విధాల ప్రయత్నిస్తుందని దానిని తిప్పికొట్టేందుకు మరింత దిగుణీకృతంగా ఉద్యమించేందుకు పార్టీ కార్యకర్తలు సమాయత్తం కావాలని పిలుపు ఇచ్చారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగని నిర్వీర్యం చేయడం, ప్రభుత్వ రంగ సంస్థల ధ్వంసం చేయడం, నిత్యవసర వస్తు ధరలు పెంచడం, రైతు కార్మిక వ్యతిరేక విధానాలను పెంచి పోషించడం వలన దేశంలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మద్దతుతో కొనసాగుతూ నేటికీ కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్త ఉందని విమర్శించారు. దేశంలో ఉగ్రవాదాన్ని పెనుభూతంగా చూపిస్తూ దేశంలో మత రాజకీయాలకు తెరలేపుతోందని అన్నారు. పాకిస్తాన్ విషయంలో అన్ని పార్టీలు మద్దతు పెట్టిన ట్రంప్ పేరు చెప్పి యుద్ధాన్ని ఆపివేయడం దేశ ప్రజలు ఎవరు జీర్ణించుకోలేక కోలేకపోతున్నారని అన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న 44 కార్మిక కోడ్లను నాలుగా కుదించడం పని గంటలు పెంచడం దుర్మార్గమన్నారు ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున సమయుక్తమై మోడీకి బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం సూపర్ సిక్స్ హామీలు నేటికీ అమలు పరచక ఇబ్బంది కలిగిస్తున్నారని తెలిపారు అవినీతిలో గత ప్రభుత్వానికి నేటికీ పరిస్థితి ఏమి మారలేదని పేర్కొన్నారు ఉపముఖ్యమంత్రి సైతం సనాతన పేరుతో ఈ దేశంలో కులమత చాందసత్వాన్ని రెచ్చగొడుతున్నారని తెలిపారు బలమైన కమ్యూనిస్టు ఉద్యమాలు పోరాటల ద్వారానే ఇలాంటి చవకపారు రాజకీయాలను ఎండగట్టి ప్రజాతంత్ర ఉద్యమాలకు సందర్భం కావాలని పేర్కొన్నారు. సమాజంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు, సహాయ కార్యదర్శి డాక్టర్ టీ జనార్ధన్ మాట్లాడుతూ... ఆగస్టు 9 10 11 తేదీలలో నగరి లో జరిగే జిల్లా మాసలు జయప్రద దానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలిపించారు. సమావేశంలో సిపిఐ కార్యవర్గ సభ్యురాలు విజయ గౌరీ అధ్యక్ష వహించగా గోపీనాథ్, కోదండ,రమాదేవి, దాసరిచంద్ర, మనీ, జయలక్ష్మి,సత్యమూర్తి, రఘు, బాలాజీ రావు, విజయకుమార్, రామ్మూర్తి, కుమారి, వేలన్, మంజునాథ్ బాబు, గుర్రప్ప, జయకుమారి, తదితరులు పాల్గొన్నారు.



# చెట్ల కింద ఉన్నత చదువులు బాధాకరం

**- విద్యార్థుల అగసాట్లను పట్టించుకోరా.?**
**- పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతన్న విద్యార్థులకు వర్సిటీ వసతి కల్పించాలి**
**- టీటీడీ చొరవ చూపించి నిరుద్యోగులకు భోజనాలు అందించాలి**
**: సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ**

**తిరుపతి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో చెట్ల కిందనే ఉంటూ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు పునరావసం కల్పించి మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ డిమాండ్ చేశారు. సీపీఐ, విద్యార్థి సంఘాల నాయకులతో వర్సిటీ గ్రంథాలయ ప్రాంగణంలో చెట్ల కింద చదువుతున్న విద్యార్థులను పరామర్శించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన ఎస్వీయూలో పీహెచ్, పీజీలు పూర్తి చేసి వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు చెట్ల కిందనే ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని ఆవేద వ్యక్తం చేశారు. విద్యార్థులతో నేరుగా కలిసి వారి పరిస్థితిని ఆరాతీయగా కనీస సౌకర్యాలు లేక, ఆర్థిక పరిస్థితి బాగోలేక చెట్ల కింద, ప్లాట్ ఫాంపైనే రాత్రింబవళ్లు ఉంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎస్వీయూ గ్రంథాలయంలో పుస్తకాలు తెచ్చుకొని అక్కడే చదువుకొని పరీక్షలకు హాజరవుతుండడం, అక్కడ విద్యార్థులు పడుతున్న అగచాట్లు వర్ణణాతీతమన్నారు. ఎస్వీయూలోనే చదువుకొని అక్కడ చోటు లేక ఇబ్బంది పడుతుండడం చూస్తుంటే బాధాకరమన్నారు. నిరుద్యోగ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై సీపీఐ నాయకులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు అన్నదాతలను, స్వచ్ఛంద సంస్థలను సంప్రదించగా వారు సానుకూలంగా స్పందించి రెండు సంవత్సరాలుగా భోజనాలు పెడుతున్న దాతలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపాస్తారు. వెంటనే వర్సిటీ అధికారులు, టీటీడీ స్పందించి వారికి పునరావాసం కల్పించి, కనీసం తత్కాలిక షెడ్డులనైనా నిర్మించి ఇవ్వడంతో పాటుగా మూడు పూట్ల వారికి ఆహారాన్ని అందించాలని కోరారు. ఆ మేరకు టీటీడీతో పాటు, రాష్ట్ర ప్రభుత్వానికి స్వయంగా లేఖ రాయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**చిత్తూరు అర్బన్, మేజర్న్యూస్:** చిత్తూరు జిల్లా కేంద్రమైన 8వార్డు వెంగళరావు కాలనీ, ఉషానగర్ కాలనీలో సోమవారం ఉదయం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) 31వ ఆవిర్భావ దినోత్సవంతో పాటు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ క్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు ఆయా కాలనీల్లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయాల్లో కేక్ కట్ కట్ చేసి సంబరాలు చేసుకోవడంతో పాటు, పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ మాట్లాడుతూ ... ఎస్సీ వర్గీకరణలో అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి మందకృష్ణ అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో మాదిగలందరూ పయనిస్తూ తమ ఇతర సమస్యలను సైతం పరిష్కరించుకునేందుకు సహకరించాలని కోరారు. కాగా ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ ధనరాజు పల్లికిషోర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరు మురళి, పుంగనూరు నియోజకవర్గం నాయకులు నరసింహులు, చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షులు ఆర్మీ గోపాల్, ఎంఎస్పి నియోజకవర్గ ఇంచార్జ్ రమణ, చిత్తూరు నగర ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ ఈశ్వర్, డీవీఎంసీ మాజీ సభ్యులు పులివారి బాబు, మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు వెంకటేష్, ధనరాజ్, నేతాజీ, కాటయ్య, శివాజీ, కృష్ణయ్య యేసు రత్నం, ఎంఎల్ఎఫ్ నేత కేశవులు, ఓ జయరాజ్, రఘు ,శ్రీరాములు, వెంకటేష్, సురేష్, నవీన్, ప్రసాద్, కర్ణ,నరేష్, సంజీవి మనోజ్ కుమార్, కార్తీక్, చిన్న, గోపి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## పశుగ్రాస క్షేత్రంలో పశువులకు టీకాలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం అన్నూరు గ్రామంలో గ్రాస్ ఉత్పవాలు బాగా పుత్తూరు ఉప సంచాలకు లు గోవిందయ్య వారి సిబ్బందిచే గ్రామం లో సందర్శించి పశుగ్రాస క్షేత్రాలలో పశు గ్రాసలకు టీకాలను వేయడం జరిగింది. అలాగే చాఫ్ కట్టర్స్ ప్రాముఖ్యతను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జగదీష్, హేమ కుమార్, కృష్ణ, వివిఎఓ శశిధర్ రెడ్డి రైతులు సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు ఎమ్మెల్యే విజయశ్రీ రాక



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ నేడు పెళ్లకూరు మండలంలోని తల్వాయి పాడు, పెన్నేపల్లి, కానూరు, చావాలి చెక్ పోస్ట్, శిరసనంబేడు పంచాయతీలో పలు అభివృద్ధి కార్యక్ర మాలలో వారు పాల్గొనున్నట్లు తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరువుతారన్నారు. మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ. అన్నదానం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ ఆఫీస్ కూడలిలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ జన్మదినం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పెళ్లి మండపం కూడలిలో 2000 మంది కి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు ఇర్ల. రాజా మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రిటైర్డ్ డిప్యూటీ తహసిల్దార్ మాసారపు వెంకటసుబ్బయ్య మాదిగ, శ్రీకాళహస్తి నియోజవర్గ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మన్నేపల్లి ఈశ్వర్ మాదిగ, శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు వెంకటముని మాదిగ, మాసారపు శ్రీనివాసులు, మోహన్, జగదీష్, వంశి, దేసయ్య, శీను, విష్ణు, భాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డు ఏర్పాటు చేయాలి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం అన్ని ప్రభుత్వ కార్యాలయలలో 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం బోర్డు ఏర్పాటు చేసి సమాచార అధికారుల పేర్లు, హోదా, మొబైల్ నెంబర్ల సమాచారం తెలిపే బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ చిలేపల్లి మాజీ సర్పంచ్ శివ శంకర్ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)లో కడ పిడి వికాస్ మర్మాత్ కు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార బోర్డు తప్పనిసరి కలిగి ఉండాలన్నారు. గ్రామంలోని ప్రతి పౌరుడు గ్రామపంచాయతీలో పలు రికార్డుల పరిశీలన కోసం దరఖాస్తు చేసే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని వారన్నారు. ప్రజల అవసరాల రీత్యా తప్పనిసరి బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

## ప్రజలు సీజనల్ వ్యాధులతో జాగ్రత్తలు తీసుకోవాలి

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** పాపా నాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెల్లూరు గ్రామం లో జరిగిన 104 సెషన్‌లో తల్లులకు, గ్రామస్థులకు వైద్యాధికా రిణి డాక్టర్ లావణ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డెమో కిరణ్ కుమార్ స్టాఫ్ దయే రియా, డెంగ్యు ఇతర సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిం చారు. వారు మాట్లాడుతూ చిన్న పిల్లలలో విరేచనాలు ప్రమాదకరమని రోజుకు 3 కంటే ఎక్కువ మార్లు విరేచనాలు అయితే ఆలస్యం చేయకుండా వైద్యాధికారి దగ్గర చూపించాలని, జింక్ మాత్రలు. ఓ ఆర్ ఎస్ ద్రావణం ద్వారా విరేచనాలు అరికట్టగలమని తెలిపారు. అలాగే పిల్లలకు 9 నెలల నుండి 5 సం॥ వరకు విటమిన్ ఏ 9 విడతలుగా అందించాలని, రోటా వైరస్ వ్యాక్సిన్ ఇప్పించాలని తెలిపారు. తల్లులు పిల్లలకు ఆహారం ఇచ్చే ముందు చేతులు శుభ్ర పరచు కోవాలని తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని అటువంటి కలుషిత నీటిని తాగినట్లైతే డయేరియా వచ్చే అవకాశం ఉందని కనుక నీటిని కాచి చల్లార్చి తాగాలని తెలిపారు. పరిసరాలలో నీరు నిలువ ఉన్నట్లైతే దోమలు వృద్ధి చెందుతాయని, దోమకాటు వలన మలేరియా,డెంగీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు.జ్వర లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులలో చికిత్స చేయించుకోవాలని కోరారు.



## టీచింగ్ అసిస్టెంట్స్‌కు అన్యాయం చేయొద్దు: ఎస్ఎఫ్ఐ వినతి

**తిరుపతి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఎస్వీయూలో కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న టీచింగ్ అసిస్టెంట్ కు అన్యాయం చేయొద్దని ఇంచార్జ్ విసి ఆచార్య అప్పారావుకి అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు కలసి సోమవారం వినతిపత్రం ఇచ్చారు. నాయకులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అభివృద్ధిలో రెగ్యులర్ అధ్యాపకుల పాత్ర ఎంత ఉందో టీచింగ్ అసిస్టెంట్ పాత్ర కూడా అంతే గణనీయంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో 2007 తర్వాత శాశ్వత అధ్యాపక నియామకాలు జరగలేదు. దీనితో అనేకమంది అత్యున్నత డిగ్రీ కలిగిన వారు టీచింగ్ అసిస్టెంట్‌గా విశ్వవిద్యాలయంలో 5నుండి 20 సంవత్సరాలు పైబడి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని వారికి ఉన్న ఉపాధి అవకాశం కూడా తొలగిస్తే వారి కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో విశ్వవిద్యాలయాల పరిధిలోని అడ్మిషన్ల ప్రక్రియను ఉన్నత విద్యా మండలికి అప్పగించ డంతో రాష్ట్రంలోనే అనేక ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న అధికారులు అడ్మిషన్ల సంఖ్య తక్కువగా ఉన్నదనే నెపంతో అక్కడ పనిచేస్తున్న అధ్యాపకులను తొలగించాలను కోవడం బాధాకరమైన విషయమన్నారు. ప్రభుత్వాలు మారిన ప్రతి సారి కొత్త విధానాలు తీసుకొని వచ్చి ప్రభుత్వ విద్యాసంస్థల వినాశ నానికి పాటుపడుతున్నారని తెలిపారు. అధికారులకు ఏ మాత్రం చిత్తశుద్ధి వున్న టీచింగ్ అసిస్టెంట్స్‌ను బలి చేయకుండా అందరికి ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. వినిపిం చిన వారిలో సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి ఎన్. మాధవ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అక్బర్, ఎఐఎస్ఎ జిల్లా కన్వీనర్ చిన్న, గిరిజన నవ సమాజ్ జాతీయ అధ్యక్షులు శివ శంకర్ నాయక్, బిసి విద్యార్థి సంఘం అధ్యక్షులు తిరుమలేష్, గిరిజన సమాజ్ జాతీయ అధ్యక్షులు మహేంద్రనాయక్, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు శివ బాలాజి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తేజ, శివ, విజయ్, చక్రి, ఉన్నారు.



**ఉత్కంఠలో తాత్కాలిక అధ్యాపకులు...** ఎస్వీయూలో ఆరు రోజుల పాటు అకాడమిక్ కన్సల్టెంట్లుకు పర్మామెన్స్ పేరుతో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో సుమారు 90 శాతం మంది వారి సబ్జెక్టులు వారిగా పర్మామెన్స్ ఇచ్చారు. ఇందులో 264 మంది వివిధ విభాగాలలో పనిచేసే అకాడమిక్ కన్సల్టెంట్లు పాల్గొన్నారు. అయితే సోమవారం యూనివర్సిటీలో పర్మామెన్స్ పేరుతో నిర్వ హించిన ఫలితాలు అధికారులు విడుదల చేస్తారని అందోళనతో అకాడమిక్ కన్సల్టెంట్లలో ఆందోళన మొదలైంది. కొంతమందిని తాత్కాలిక అధ్యాపకులను తొలగిస్తారని, మరి కొంతమంది పెర్ఫా ర్మన్స్ సరిలేని వారిని కూడా తీసేస్తారన్న సమాచారంతో వారిలో ఉత్కంఠత నెలకొంది. గత ప్రభుత్వంలో చేతకాని అధికారులు చేసిన తప్పులను కూటమి ప్రభుత్వంలో ఆ తప్పులు చేయరాదని అభ్యర్థులు కోరుతున్నారు. ఏదిఏమైనప్పటికీ తాత్కాలిక అధ్యాపకులలో ఎస్వియూ యూనివర్సిటీలో ఏమి జరుగుతుందోనన్న ఆందోళనలో తాత్కాలిక అధ్యాపకులు ఎదురుచూస్తున్నారు. ఎక్కడ ఏ వ్యక్తిని పలకరించిన తాత్కాలిక అధ్యాపకుల లిస్ట్ గురించి మాట్లాడుకుంటూ గుసగుస లాడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో ఎవరికి చేయి ఇస్తుంది ఎవరిని వదిలేస్తుంది అన్న భయాందోళనకు అధ్యాపకులు ఎదురుచూస్తు న్నారు. నేడు అకడమిక్ కన్సల్టెంట్ల రెన్యువల్ చేస్తూ అనుకూలంగా ఫలితాలు ఉంటాయని ఆశిస్తూ ఎదురుచూస్తున్నారు.

## బీసీ హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండల కేంద్రం బిసి సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సోమవారం సాయంత్రం ఏడున్నర గంటలకు జిల్లా బిసి సంక్షేమ అధికారి భరత్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు తయారు చేసిన భోజనం, మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత విద్యార్థులకు తయారు చేసిన భోజనం తనే స్వయంగా వడ్డించారు. వారితో పాటు విచ్చేసిన తిరుపతి సహాయ బి సి సంక్షేమ అధికారిణి జ్యోత్స్న గారు విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. ఆ తరువాత విద్యార్థులతో కలసి సహ పంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ క్రమశిక్షణ కలిగి, ప్రణాళికా బద్ధంగా, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని హితవు పలికారు. విద్యార్థులు వ్యక్తి గత ఆరోగ్య శుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉండాలాలి సూచించారు. తదనంతరం వసతి గృహంలో జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతను పరిశీలించి వసతి గృహ సంక్షేమ అధికారి పల్లా వేంకటేశ్వర్లుకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారితో పాటు సహాయ బిసి సంక్షేమ అధికారిణి జ్యోత్స్న, వసతి గృహ సంక్షేమ అధికారి పల్లా వేంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



## పేదలపై ప్రభావం చూపే వాటిపై సిఎం వైఖరి మార్చుకోవాలి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై భారాన్ని మోపే ఆలోచనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్చుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి హెచ్చరించారు. సోమవారం ఉదయం చిల్లకూరు మండలం నెలబల్లి రెట్టపల్లి గ్రామం లో మండల మహాసభ రమేష్ అధ్యక్షతన బహిరంగ జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ సాగరమాల ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని అధిక ధరలు తగ్గించాలని ప్రజలపై భారాన్ని మోపే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి మాట్లాడుతూ సిపిఐ శత వసంత వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా మండల, జిల్లా మహాసభలు జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నస్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరారు. స్మార్ట్ మీటర్లు పెడితే తప్పకుండా పగలగొట్టి లోకేష్‌కు బహుమతిగా ఇస్తా మని ఆయన ఎద్దేవా చేశారు. గూడూరు నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో భూ సమస్యలు పరిష్కారం కాకుండా చిన్న సన్నకారు రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆ సమస్యలు పరిష్క రించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శిం చారు. టెక్స్ టైల్స్ పరిశ్రమ కోసం 750 ఎకరాలు రైతాంగం నుంచి తీసుకొని ఆ పరిశ్రమలు నడపకుండా భూములను విక్రయాలు చేయ డం సిగ్గు చేటన్నారు. పెంచలయ్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అనేక లొసుగులను ప్రవేశపెట్టి ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చాలని చూస్తున్నారని ఇది కేంద్ర ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. గూడూరు నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం సిపిఐ పోరాటాలు తప్ప మరొకటి లేదన్నారు. అనంతరం చిల్లకూరు సిపిఐ మండల కమిటీని ప్రకటించారు. మండల కార్యదర్శి గా రమేష్‌ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ మహాసభలో ప్రజా సంఘాల నాయకులు సివిఆర్ కుమార్ నారాయణ రఘురామయ్య తలారి మస్తానయ్య సునీల్ సిపిఎం నాయకులు ముత్యాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలి

## హాస్టల్ లో మౌలిక వసతులపై శ్రీకాళహస్తి ఆర్డిఓ సమీక్ష



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎస్సీ. బిసి సంక్షేమ హాస్టల్స్ సిబ్బంది. వార్డెన్ లతో సోమవారం శ్రీకాళహస్తి పట్టణం మున్సిపల్ కార్యాలయంలో శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజనల్ అధికారి భాను ప్రకాష్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రతి హాస్టల్ వార్డెన్ తో చర్చించారు. హాస్టల్ విద్యార్థులు త్రాగునీరు. స్థానపుగదులు. మరుగుదొడ్లు సమస్యలపై చర్చించారు. హాస్టల్ వార్డెన్ ఉదయం. మధ్యాహ్నం. సాయంత్రం హాస్టల్ విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని సూచించారు. తిరుపతి జిల్లా బీసీ. ఎస్సీ సంక్షేమ అధికారులుతో సుదీర్ఘంగా చర్చించి సలహాలు సూచనలు చేయడం జరిగింది. చిన్న చిన్న విషయాలు పునరావృతం కాకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని సూచించారు. ప్రభుత్వం మెనూ ప్రకారం భోజనాలు వడ్డించాలని కోరారు. వార్డున్ హాస్టల్ విద్యార్థులకు ప్రతినిత్యం అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబిసిడబ్ల్యుఓ మునీంద్ర. ఏ ఎస్ డబ్ల్యూ ఓ ఉదయేశ్వరి. ఏ ఎస్ డబ్ల్యూ ఓ తదితరులు పాల్గొన్నారు.

# తొట్టంబేడు మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు. శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచన మేరకు తొట్టంబేడు మండలం పెన్నెలపాడు గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పర్యటించడం జరిగింది. వివిధ సమస్యల మీద నోట్ చేసుకొని మా ఎమ్మెల్యేకి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంత మేరకు ప్రభుత్వ కార్యక్రమాలు అందుతున్నాయి ప్రజల నుంచి స్పందన లభించింది, ముఖ్యంగా తల్లికి వందనం ఎన్టీఆర్ భరోసా గ్యాస్ సబ్సిడీ మీద ప్రజలు కుటుంబాలు హర్షాతి రేఖలు వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రావిళ్ళ మునిరాజు నాయుడు సమక్షంలో రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడ జర చంద్ర నాయుడు, లెక్కల మురళి నాయుడు క్లస్టర్ ఇంచార్జ్ కొన్నలి రమేష్, బూత్ ఇంచార్జ్ చెంచయ్య, మెరిమీ సుబ్రహ్మణ్యం, రాజేష్, మస్తాన్ నాయుడు , వేణుగోపాల్ నాయుడు. టిడిపి సీనియర్ నాయకులు సింగమాల భాస్కర్ , కమల్ కుమార్ , బోనపల్లి రామానాయుడు, చోడవరం ఎర్రయ్య , సుశేఖర్ నాయుడు, చలపతి, పూడి శేషం నాయుడు, నేలబల్లి సునీల్, గున్నయ్య , ,కనపర్తి శంకర్ నాయుడు, కనపర్తి జయరామయ్య, కనపర్తి వాసు నాయుడు, విజయ నాయుడు. బోనుపల్లి రాజేంద్ర గారు, రమణారెడ్డి, రామ్మూర్తి, సచివాలయం అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు ఇచ్చిన ఇంటి స్థలాలను చూపించేంతవరకు పోరాటం ఆగదు..

### సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు

**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** కళాకారులకు గతంలో ఇచ్చిన ఇంటి పట్టాలుకు సంబంధించిన ఇంటి స్థలాలను అధికారులు చూపించేంతవరకు పోరాటం ఆగదు అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అన్నారు ఆయన సోమవారం తాసిల్దార్ కార్యాలయం వద్ద కళాకారులతో నిరసన తెలుపుతూ పట్టాలు ఇచ్చారు ఇంటి స్థలాలు చూపించండి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ. దొరవారిసత్రం మండల పరిధిలో ఉన్న సుమారు 100 మంది కళాకారులకు గతంలో సర్వేనెంబర్ 44 లో ఇంటి నివాసం పట్టాలు మంజూరు చేశారు, అప్పట్లో వాటిలో సోమతి లేక ఇల్లు నిర్మించుకోలేక కళాకారులకు ఇచ్చిన స్థలం ఖాళీగా ఉన్నది అయితే గత కొన్ని నెలలుగా ఆ స్థలంలో కళాకారులు ఇల్లు నిర్మించుకోవాలని పొగ ఫారెస్ట్ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులు ఆ స్థలంలోకి పోనీకుండా అడ్డుకుంటున్నారు అప్పటినుంచి పోరాడుతూనే ఉన్నాము రెవెన్యూ శాఖ అధికారులు ఆ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లు లేవు అని తెలుపుతూ ఉన్నారు. కాబట్టి కళాకారులకు ఇంటి నిర్మాణం కొరకు ఇచ్చిన స్థలాలను మాకు చూపించేంతవరకు పోరాటం ఆగదని ఆయన అన్నారు. అప్పట్లో కళాకారులు గ్రామాలలో వీధి నాటకాలు వేసి నిరక్ష రాశులను అక్షరాసులగా తీర్చి దిద్దడం లాంటి కార్యక్రమాలు ఎన్నో చేయడం జరిగింది. ఇలాంటివన్నీ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఇంటి స్థలాలు ఇచ్చితే అవి లేవు అనడం ఎంత దురదృష్టమో అని అన్నారు. ఇప్పుడు అధికారం పార్టీ పాఠశాలల విలీనం చేయడంతో గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు గ్రామానికి దూరంగా పాఠశాల ఉండడంతో పోలేక గ్రామాలలో విద్యార్థులు డ్రాప్ అవుట్ అవుతున్నారు. ప్రభుత్వం పాఠశాల విలీనంను రద్దుచేసి ఏ ఏ ఊర్లో ఉన్న పాఠశాలలో ఆ ఊర్లోనే ఉండే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఈ విషయంపై తాసిల్దార్ శైలకుమారి మాట్లాడుతూ. వారం రోజుల్లో పరిశీలించి మీకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు తాసిల్దార్ తో పాటు ఎస్సై అజయ్ కుమార్, మరియు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు శివ కవి ముకుందా,మున్నెయ్య,వీరాస్వామి ప్రభాకర్ రఘు తదితరులు ఉన్నారు.



# గంగవరం పోలీసులకు డ్రోన్ కెమెరా వితరణ

### – మదర్ థెరిసా

**పలమనేరు మేజర్న్యూస్:** శాంతి భద్రతల పర్యవేక్షణలో భాగంగా పోలీస్ శాఖ వారి అభ్యర్థన మేరకు మదర్ తెరిసా కళాశాల యాజమాన్యం వారు సోమవారం ఉదయం ఒక డ్రోన్ కెమెరాను పలమనేరు డి.ఎస్.పి దేగల ప్రభాకర్ కు అందించినట్లు కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఈ డ్రోన్ కెమెరా పలమనేరు పోలీస్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు ఎంతో సహాయపడుతుందని సుమారు 1.5 లక్షల రూపాయల విలువ కలిగిన డ్రోన్ కెమెరా ను పోలీస్ శాఖ వారికి బహుకరించినందుకు మదర్ తెరిసా కళాశాల యాజమాన్యం వారికి డి.ఎస్.పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి తో పాటు గంగవరం సిఐ ప్రసాద్, కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం ఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.